PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# మేటి నటుడికి కడసారి వీడ్కోలు...

హైదరాబాద్: విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి అంత్యక్రియలు ముగిశాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం (జూలై 13) ఉదయం హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య ఆయన అంత్యక్రియలు హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో జరిగాయి. ఆయన పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఫిల్మ్ నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర సాగింది. వందలాది మంది సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు కడసారి నివాళులర్పించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రకాశ్ రాజ్, వెంకటేశ్, రానా దగ్గుబాటి వంటి పలువురు సినీ ప్రముఖులు కోట శ్రీనివాసరావుకు నివాళులర్పించారు. చిరంజీవి ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి, ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరిద్దరూ ఒకే సినిమాతో (ప్రాణం ఖరీదు, 1978) తమ సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితర రాజకీయ ప్రముఖులు కూడా ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కోట శ్రీనివాసరావు తెలుగు సినీ చరిత్రలో తనదైన ముద్ర వేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా తన సినీ జీవితంలో 750కి పైగా సినిమాల్లో నటించారు. ఆయన విలక్షణమైన నటనకు, ముక్కుసూటి వ్యక్తిత్వానికి పేరుగాంచారు. పద్మశ్రీ పురస్కారం అందుకున్న కోట శ్రీనివాసరావు 1999 నుండి 2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు.

# కోట మృతిపై ప్రధాని మోదీ స్పందన

హైదరాబాద్: టాలీవుడ్ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోట మరణం పట్ల ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి" అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. కోట గతంలో బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన సంగతి తెలిసిందే.

# 'స్పేస్ పాలసీ'ని ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: ఏపీ ప్రభుత్వం స్పేస్ పాలసీని ప్రకటించింది. ఐదేళ్లపాటు అమలులో ఉండేలా మార్గదర్శకాలు జారీ చేసింది. స్పేస్ పాలసీ అమలుకు ఏపీ స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారుల్ని ఆదేశించింది. అంతరిక్ష ప్రాజెక్టుల విషయంలో పెట్టుబడిదారులకు ఈ కార్పొరేషన్ సాయం చేస్తుందని వెల్లడించింది. మౌలిక వసతుల అభివృద్ధి, స్టార్టప్ నిధులు, పెట్టుబడులను ఆకర్షించాలని.. దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని కార్పొరేషన్‌కు నిర్దేశించింది. శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో స్పేస్ సిటీలు ఏర్పాటు చేస్తామని పేర్కొంది. భూ కేటాయింపు, దరఖాస్తుల పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

# బీహార్ లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు

బీహార్ : అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధత కోసం బీహార్ లో ఎలక్షన్ కమిషన్ (ఈసీ) చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సర్వేలో పలు షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. బీహార్ లో అక్రమంగా నివాసం ఉంటున్న పలువురు బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ పౌరులు కూడా ఓటు హక్కు పొందారని తేలింది. ఓటర్ జాబితాలో వారి పేర్లు ఉన్నాయని ఈసీ అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 1 నుంచి ఇలాంటి అనర్హుల పేర్లను ఓటర్ జాబితాలో నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఈ సర్వేపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, ఈసీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించాయి. అనర్హుల పేరుతో ప్రతిపక్షాల ఓటు బ్యాంకును ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకే ఈ సర్వే చేపట్టిందని ఆరోపించాయి. ఈ విషయంపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈసీ చేపట్టిన సర్వే రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. ఎన్నికల ముందు సర్వే చేయడంపై ఈసీని ప్రశ్నించింది.

# మా అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసమే: పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ఢిల్లీ: భారత్ ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో అణు ఉద్రిక్తతలు ఏర్పడ్డాయని, పాకిస్థాన్ అణుదాడికి సిద్ధమైందని వచ్చిన కథనాలను ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తోసిపుచ్చారు. పాకిస్థాన్ అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసం, ఆత్మరక్షణ కోసమే తప్ప, ఇతరులపై దాడుల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో పాకిస్థాన్ నుంచి "అణు బ్లాక్‌మెయిల్" కుట్రలు జరిగాయని ఆరోపణలు రావడంతో, భారత్ వాటిని ద్వైపాక్షికంగా ఎదుర్కొంటామని శపథం చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనే, భారత్ సింధు నదీ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీనికి ప్రతిస్పందనగా, పాకిస్తాన్ తమ "సంపూర్ణ బలంతో" ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఈ ప్రకటన అణు బెదిరింపుగానే భావించాల్సి ఉంటుందని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే షెహబాజ్ షరీఫ్ అణ్వాయుధాల గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. పాకిస్థాన్ యొక్క అణ్వాయుధ సామర్థ్యం దేశ భద్రతకు కట్టుబడి ఉందని, కానీ అది దౌర్జన్యం చేసేందుకు ఉద్దేశించినది కాదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటమే పాకిస్థాన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# కోట ఒకే సీన్ లో రెండు రకాలుగా నటించగలరు: సీఎం చంద్రబాబు




అమరావతి: తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన కోట శ్రీనివాసరావు (83) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జూబ్లీహిల్స్‌లోని కోట నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోట శ్రీనివాసరావు నటనా ప్రతిభ, సినీ రంగానికి చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కోట శ్రీనివాసరావు నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ సినిమాల్లో 750కి పైగా చిత్రాల్లో నటించి, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనదైన ముద్ర వేశారని వివరించారు. "కోట శ్రీనివాసరావు గారి మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన కళాత్మక కృషి, నటనా నైపుణ్యం ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "కోట శ్రీనివాసరావుతో నాకు సన్నిహిత అనుబంధం ఉంది. 1999లో నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్నప్పుడు కోట బీజేపీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. పదవీకాలంలో ప్రజాసేవకు పాటుపడ్డారు. కోట నటనాపరంగా ఎంతో ప్రతిభావంతుడు. ఒకే సీన్ లో ఏడిపించగలరు, భయపెట్టగలరు... ఆ సామర్థ్యం కోట సొంతం. పద్మశ్రీ, 7 నంది అవార్డులతో సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు" అని చంద్రబాబు వివరించారు. కోట మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సినీ ప్రముఖులు చిరంజీవి, పవన్ కల్యాణ్, ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు సినీ, రాజకీయ రంగాల్లో చేసిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు కొనియాడారు.

# అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ.. ఏపీ ప్రభుత్వం ఆదేశాలు



అమరావతి: రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు పింఛన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మంత్రిమండలి భేటీలో పునరుద్ధరణకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలోనే రాజధాని నిర్మాణంలో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పింఛన్లను మంజూరు చేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలు పింఛన్లకు అర్హులుగా గుర్తించారు. మరోవైపు నేలపాడులో ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.524.70 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. 18 టవర్లలో 432 అపార్ట్‌మెంట్ యూనిట్ల నిర్మాణం జరుగుతోంది.

# వైభవంగా సికింద్రాబాద్ లష్కర్ బోనాలు..



ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారిని భారత రాష్ట్ర సమితి నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు.

వైభవంగా సికింద్రాబాద్ లష్కర్ బోనాలు.. అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

చరిత్రాత్మకమైన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాళ ఉదయం 4 గంటలకు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ద్వారాలు తెరిచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలిపూజ చేసి బోనం సమర్పించారు. అనంతరం సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునేందుకు అనుమతించారు. ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎంకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. అనాదిగా హైదరాబాద్‌లో బోనాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణి ఉంటుంది. తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది.

అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆరు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇందులో రెండు క్యూలైన్లు బోనాలతో వచ్చే మహిళల కోసం, ఒకటి వీఐపీ పాస్‌లతో వచ్చే వారికి, మిగతావి సాధారణ భక్తులకు కేటాయించారు. బోనాలతో వచ్చే మహిళలతోపాటు ఐదుగురు కుటుంబ సభ్యులను అనుమతిస్తారు. దేవదాయ శాఖ అధికారులు దేవాలయం మొత్తం రంగులు, పువ్వులు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు 24 గంటలు పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా సిబ్బందిని నిమించారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. జలమండలి అధికారులు ఐదు ప్రాంతాల్లో మంచినీటి శిబిరాలను ఏర్పాటు చేసి వాటర్‌బాటిళ్లు, మంచినీటి ప్యాకెట్లు అందించనున్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్‌లను సిద్ధంగా పెట్టారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భక్తులను అలరించేందుకు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళాకారులతో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శివసత్తులు, జోగినుల కోసం అధికారులు ప్రత్యేక సమయాన్ని కేటాయించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు వారికి ప్రత్యేకంగా అనుమతిస్తారు. ఆ సమయంలో తమ సంప్రదాయ పద్ధతిలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవచ్చు. బాటా వైపు నుంచి క్యూలైన్లలో కాకుండా నేరుగా ఆర్చ్ గేటు వరకు అనుమతిస్తారు.

# కోట శ్రీనివాసరావు జీవితంలో కోల్పోయినవి ఆ రెండే..!



హైదరాబాద్: విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు లేరనే వార్త చిత్ర పరిశ్రమతో పాటు, యావత్ తెలుగు ప్రేక్షకులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వందల సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. 40ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన ఆయన తన జీవితంలో కోల్పోయిన విషయాలు రెండే రెండు ఉన్నాయని ఓ సందర్భంలో గుర్తు చేసుకుని బాధపడ్డారు. "నా మొత్తం జీవితంలో కోల్పోయిన విషయాలు రెండున్నాయి. ఒకటి సరైన సమయంలో కుటుంబంతో గడపలేకపోయాను. షూటింగ్స్ ఉండి నెలకో, రెండు నెలలకో ఓసారి ఇంటికి వచ్చిన సందర్భాలున్నాయి. నాకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు. పిల్లల చిన్నతనంలో వారి అచ్చటా ముచ్చట పెద్దగా చూసుకుంది లేదు. వారి వెనకాల ఉండి నడిపించింది లేదు. నా అదృష్టం ఏంటంటే పిల్లలు చదువుకుని, బుద్ధిమంతులయ్యారు. ఇక రెండోది- జనరల్ నాలెడ్జ్ లేకుండా పోయింది. పొద్దున్న ఐదింటికో, ఆరింటికో వెళ్లిపోయేవాడిని. తిరిగి వచ్చేసరికి అర్ధరాత్రి దాటి ఏ రెండో అయ్యేది. ప్రపంచంలో ఏం జరుగుతుందనేది కూడా పట్టించుకోలేదు. ఈ రెండింటి గురించి తలుచుకొని నాలో నేను ఏడుస్తూ ఉంటాను. నా జీవితం ఎలా అయిపోయిందంటే అప్పుడు తినడానికి టైమ్ లేదు. ఇప్పుడు తిందామంటే తినలేను. అప్పట్లో ఎవరు ఏం చేసేవారో కూడా తెలిసేది కాదు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు.. ఏవీ పట్టేవి కావు. ఎవరికైనా టైమ్ వస్తే టైమ్ ఉండదని అర్థమైంది. ఆ రోజులు అలా గడిచిపోయాయి"

కోట శ్రీనివాసరావు అపురూప 'చిత్ర'మాలిక

"నా కొడుకు మరణం నాకు చాలా పెద్ద దెబ్బ. ఎంతో బాధను మిగిల్చింది. ఆత్రేయగారు అన్నట్టు.. 'అనుకున్నామని జరగవు అన్నీ.. అనుకోలేదని ఆగవు కొన్ని' జీవితం వెళ్లిపోయింది.. వెళుతోంది.. ఈ వయసులో పితృశోకం భరించవచ్చు. పుత్ర శోకం భరించలేం. తండ్రిగా ఆ బాధను అనుభవిస్తున్నాను. ఈ దుఃఖాన్ని ఎవరూ పూడ్చలేరు. దేవుడు ఈ కష్టం ఇచ్చాడని ఏడుస్తూ కూర్చుంటే నన్ను నమ్ముకున్నవారు ఉన్నారు. వాళ్లేమై పోతారు. ఎలాగూ తప్పదు కాబట్టి.. నడిపించాలి అంతే" అని పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకొంటూ కోట బాధపడ్డారు.

అందుకే హీరోగా చేయలేదు!

అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు హీరోగా మాత్రం చేయలేదు. అందుకు కారణాన్ని కూడా పంచుకున్నారు. "నేను పరిశ్రమలోకి వచ్చేటప్పుడే దృష్టి హీరో పాత్రలపై లేదు. నాకప్పటికే 40 వచ్చాయి. ఇప్పటికీ నా ఇంటి ముందు నుంచి ఎవరైనా వెళ్తే 'నటుడు కోట శ్రీనివాసరావు ఇల్లు' అనుకుంటారు. అదే నేను తదుపరి కాలంలో హీరో గానో, దర్శకుడిగానో, నిర్మాతగానో అయి ఉంటే 'వీడికెందుకురా ఈ పనులు' అని పరాచకాలు ఆడి ఉండేవారు. నాకు అది ఇష్టం లేదు. హీరోగా చేయాలన్న ఆలోచన లేదు కాబట్టే ఇంకా జీరో కాకుండా ఉన్నాను. పరిశ్రమకు ఎంతగానో రుణపడి ఉన్నాను" అని చెప్పుకొచ్చారు.

# రాష్ట్ర బీజేపీ నేతలు ప్రధాని మోదీపై ఒత్తిడి తేవాలి



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించినందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఇతర నాయకులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రిజర్వేషన్ల విషయంలో తనను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అన్నారు. బీసీల వందేళ్ల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని తెలిపారు. 'కులగణన చేస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ ప్రకటించారు. ఆయన మాట మాకు శిలాశాసనం. నాయకుడు మాట ఇస్తే దాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత నాది, మా పీసీసీ అధ్యక్షుడిది . ఏడాదిలో పక్కాగా కులగణన పూర్తి చేశాం. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణ మోడల్‌లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారు. కులగణనకు వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జంతర్ మంతర్‌లో నిర్వహించిన ధర్నాకు 16 పార్టీలు మద్దతు ఇచ్చాయి. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించింది. తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది'అని సీఎం పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే సామాజిక బహిష్కరణ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకించేవారికి సామాజిక బహిష్కరణ శిక్ష విధించాలని సీఎం పిలుపునిచ్చారు. 'రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా నేను సిద్ధం. అర్ధరాత్రి కూడా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేస్తా. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంతకాలం ఈ ఎన్నికలు వాయిదా వేశాం. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా బీసీలైన గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. కేసీఆర్ ఇప్పుడు వాళ్లను మాపైకి ఉసిగొల్పుతున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ మేం ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది నేను. నాకు తోడుగా ఉండండి. రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలి. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తా. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించండి. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం. అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయం. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలి'అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# డీజీపీకి కవిత ఫిర్యాదు

హైదరాబాద్: తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మల్లన్నపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు చేశారు. విచక్షణాధికారాలు ఉపయోగించి ఆయన్ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో మహిళలకు ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. బోనం ఎత్తుకున్న ఆడబిడ్డను అమ్మవారిలా చూసే సంస్కృతి మనది. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో మహిళలు రాజకీయాల్లోకి వస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు పరుషపదజాలంతో విమర్శలు చేస్తే వచ్చేవాళ్లు కూడా వెనక్కి తగ్గే పరిస్థితి ఉంటుంది. ఉచ్ఛరించలేని దారుణమైన వ్యాఖ్యలను మల్లన్న చేశారు. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావద్దా?ఏదైనా ఉంటే అంశం ప్రాతిపదికన మాట్లాడాలి తప్ప ఏం మాటలివి? దాదాపు ఏడాదిన్నరగా బీసీ సమస్యలపై తెలంగాణ జాగృతి తరఫున పోరాటం చేస్తున్నాం. ఏ రోజూ తీన్మార్ మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఆయన ఎందుకు అలా అన్నారో తెలియదు.

వాళ్లిద్దరిపై ఫ్రస్ట్రేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు..తీన్మార్ మల్లన్న ఆగ్రహం

తెలంగాణ ప్రజలు పరుష పదజాలాన్ని సహించరు. మల్లన్న చేసిన వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు వెళ్లారు. సామాన్యులపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఎందుకు?ఇది ప్రజాస్వామ్యం. దీనిలో అనేకమంది ప్రజల జీవితాలు ముడిపడి ఉన్నాయి. జాగృతి ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అందులో బీసీ ఉద్యమం ఒకటి. ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తాం. నాలాంటి వాళ్లను కోట్లాది మందిని తయారు చేస్తా. తక్షణమే తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ అరెస్ట్ చేయించాలి. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌ను కలుస్తాం" అని కవిత అన్నారు.

డీజీపీకి కవిత ఫిర్యాదు

తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై డీజీపీకి కవిత ఫిర్యాదు చేశారు. పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలతో ఆమె డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాజ్యసభకు నలుగురు ప్రముఖులు.. నామినేట్ చేసిన రాష్ట్రపతి

ఢిల్లీ: రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. పలువురు సభ్యుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్యం, సైన్స్, కళలు మరియు సామాజిక సేవ వంటి రంగాలలో విశేష సేవలందించిన ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లాయర్ ఉజ్వల్ నిగమ్, సదానందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.

ఇదీ నేపథ్యం..

ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.

సదానందన్ మాస్టే.. కేరళలో అట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త, విద్యావేత్త.

హర్ష్ వర్ధన్ ష్రింగ్లా.. భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త.

డాక్టర్ మీనాక్షి జైన్.. ప్రముఖ చరిత్రకారిణి, విద్యావేత్త.

# తెలంగాణ మరో కొత్త రాజకీయ పార్టీ

మొదటి పేజి తరువాయి




తీన్మార్ మల్లన్న కార్యాలయంలో కాల్పులు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేపట్టిన బీసీ ఉద్యమాన్ని తప్పుబడుతూ మల్లన్న పలు వ్యాఖ్యలు చేశారు. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లిలోని ఆయన ఆఫీస్‌పై దాడి చేశారు. అయితే, దాడితో అప్రమత్తమైన తీన్మార్ మల్లన్న గన్‌మెన్‌లు గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు.

తెలంగాణ మరో కొత్త రాజకీయ పార్టీ

జాగృతి కార్యకర్తల దాడిపై తీన్మార్ మల్లన్న మీడియాతో మాట్లాడారు. నాపై హత్యాయత్నం జరిగింది. నన్ను కాపాడేందుకు గన్ మెన్ ఫైర్ చేశారు. దాడి నాపై చేసి.. కవిత డీజీపీకి ఫిర్యాదు చేయడం సిగ్గు చేటు. పక్కా ప్లాన్ ప్రకారం దాడి చేశారు. దాడికి ఉసిగొల్పిన కవిత శాసన మండలి సభ్యత్వం రద్దు చేయాలి. త్వరలో రాజకీయ పార్టీ పెడతా.. బీసీలను ఏకం చేస్తానని తెలిపారు.

గతంలో తెలంగాణ నిర్మాణ పార్టీ'

2023లో తీన్మార్ మల్లన్న ఓ కేసులో భాగంగా చర్లపల్లి జైలులో శిక్షను అనుభవించారు. చర్లపల్లి జైలు నుంచి విడుదల అనంతరం 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో రాజకీయపార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో (2024) మేడ్చల్ అసెంబ్లీ స్థానం నుంచి తన పార్టీ తరఫున పోటీ చేస్తానని తెలిపారు.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ప్రజల మనోభావాలు గౌరవించేందుకు కాదని, మహారాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశం కోసమేనని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేది యువతేనని..రైట్ రీ కాల్ తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఇప్పుడు మరోసారి తీన్మార్ మల్లన్న తాను కొత్త రాజకీయ పార్టీని పెట్టనున్నట్లు ప్రకటించడం గమనార్హం.

## మండలంలో ఉన్న ప్రతి గ్రామం సమస్య పరిష్కరిస్తాం

.. ఏమైనా సమస్య ఉంటే ఫోన్ చేయండి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. రఘు



ఏటూరు నాగారం ప్రభాత సూర్యుడు:ఏటూరు నాగారం మండలం ఎక్కెల గ్రామస్తులతో సమావేశమైన ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ కమిటీ గ్రామస్తులు గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తధానంతరం గ్రామ అభివృద్ధికి ఏం కావాలో గ్రామంలో ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు సంబంధిత అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో కరెంటు ఏఈ గ్రామపంచాయతీ ఈవో తో ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు మాట్లాడారు. గ్రామంలో కరెంట్ సమస్య గాని సిసి రోడ్ల సమస్య గాని వ్యవసాయానికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే మండల అధికారులు వెంబటే స్పందించి దాని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని లేకపోతే తమకు దృష్టికి తీసుకురావాలని రఘు అన్నారు తమ దృష్టికి తీసుకెళ్తే మంత్రివర్యులుసీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవేందర్ అధికార ప్రతినిధి లాలయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.


## అఖిల భారత గౌడ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్‌గా మాజీ యంపిటిసి భీమగోని భాస్కర్ గౌడ్



అబ్దుల్లాపూర్‌మెట్ - ప్రభాత సూర్యుడు :అఖిల భారత గౌడ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్‌గా కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి భీమగోని భాస్కర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్‌గా జెల్లా శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడిగా ఎరుగల జంగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సందిళ్ళ శ్రీశ్కెలం గౌడ్‌లను కూడా నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ మాట్లాడుతూ..గౌడ సామాజిక వర్గానికి చెందిన యువతను విధ్యావంతులుగా తీర్చిదిద్ది, గీత కార్మికులకు ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి కృషి చేస్తామన్నారు. భీమగోని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా గౌడ కులస్థుల అభ్యున్నతి, గౌడ్ కుటుంబాల సంక్షేమానికి తోడ్పడుతానికి తెలిపారు.

## నకిలీ పత్రాలతో స్థానికేతరులంటూ బెదిరింపులు

- కబ్జాదారుల నుండి తన ప్లాట్లను కాపాడాలని అధికారులకు పిర్యాదు
- కష్టార్జితంతో కొనుగోలు చేసిన ప్లాట్స్ ఆక్రమించడం బాధాకరం
- అధికారులే న్యాయం చేయాలి : భూబాధితుడు పోలాకి సూర్యనారాయణ



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :అక్రమంగా తమ ప్లాట్లను కబ్జా చేసి, నకిలీ పత్రాలతో స్థానికేతరులంటూ బెదిరింపులకు పాల్పడుతున్నరని విజయవాడకు చెందిన బాధితుడు పోలాకి సూర్యనారాయణ అబ్దుల్లాపూర్ మెట్ మండల అభివృద్ధి అధికారినికి, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులకు రాతపూర్వకంగా పిర్యాదు చేశారు.బాధితుడు ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అబ్దుల్లాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 14 ఎకరాలు భూమిని పట్టాదారులైన నారం బాబు, నారం శంకర్ లు జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కి జీపీఏ ద్వారా రిజిస్ట్రేషన్ చేయగా, అందులో 6 ఎకరాలు జీ కే శ్రీ సాయి కృష్ణ రియల్ ఎస్టేట్ వారు కొనుగోలు చేసారు. వారికి సంబందించిన డాక్యుమెంట్ నెం. 1482/2004 ద్వారా సర్వేనెం.144లో ప్లాట్ నెం. 467, 468 లో 414 చదరపు గజాల భూమిని కొనుగోలు చేసి డాక్యూమెంట్ నంబర్ 3372/2025, 3373/2025 రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. కానీ డాక్యు మెంట్ నెం. 267/ 2012 ద్వారా నారం బాబు తన భార్య పేరు మీద ఒక ఎకరం, అలాగే డాక్యు మెంట్ నెం. 266/2012 ద్వారా నారం శంకర్ తన భార్య పేరుమీద ఒక ఎకరాన్ని రిజిస్ట్రేషన్ చేయించి దాని ఆధారంగా ప్లాట్స్ ను డబుల్ రిజిస్ట్రేషన్ చేయుచున్నారని ఆరోపించారు. వారికున్న 16 ఎకరాల భూమి కంటే అదనంగా 19 ఎకరాల వరకు భూ విక్రయాలు జరిపినట్లు ఆరోపించారు. ప్లాట్ నెం. 75,76 లకు సంబందించిన డాక్యు మెంట్స్ 1527/2025, 1529/2025 లను గ్రామ పంచాయతీలో దరఖాస్తు పెట్టి ప్రహరీ గోడ ను నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి నిర్మాణం పై పిర్యాదు చేయగా నిర్మాణ పనులను నిలిపి వేయగా దొంగ చాటుగా అక్రమంగా గోడ నిర్మాణం చేపడుతున్నారని వివరించారు. పంచాయతీ అధికారులు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఫిర్యాదులో తెలిపారు. అలాగే స్థానికేతరలంటూ భయభ్రాంతులకు గురించేయడంతో పాటు వారి అక్రమ నిర్మాణం పై పోలీసుల ను ఆశ్రయించి పిర్యాదు చేశామన్నారు. కష్టపడి డబ్బును పోగు చేసుకుని కొనుగోలు చేసిన తన ప్లాట్స్ ఆక్రమించుకోవాలని చూడడం ఎంత వరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలుగు నట దిగ్గజం : కోట శ్రీనివాసరావు



ప్రభాత సూర్యుడు :ప్రముఖ నటుడు, మాజీ ఎమ్మెల్యే, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారి మరణ వార్త యావత్ సినీ ప్రేక్షకులందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకులను అలరించిన కోట శ్రీనివాసరావు గారికి అభిమానులు కోకొల్లలు. కోట అంటేనే హాస్యం, విలనిజం. హాస్యం ఆయన చిరునామా, విలనిజం ఆయన నైజం, నటనలో హాస్యాన్ని పండించడంలో ఆయనది ప్రత్యేక శైలి, కడుపుబ్బా నవ్వించడంలో. క్రూరత్వమైన పాత్రలతో ప్రేక్షకులను భయపెట్టించడంలో కోట తరువాతే ఎవరైనా. ఏ పాత్ర చేసినా తన నటనా పటిమతో రక్తి కట్టించే నటుడు ఒక్కమాటలో చెప్పాలంటే ఓ లెజెండ్. ఆయన నటించిన కొన్ని విలక్షణమైన పాత్రలు శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆయన నటనలో జీవించి అందరిని నవ్వించాడు, ఆయన ఏ వేషం వేసినా ఆ పాత్రకు తగ్గట్టుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సహచర నటుల్లో కూడా ఆయనకు అభిమానుల ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు కోటన్నా నటనకు కోట్లమంది అభిమానులున్నారని. ఆయన నటించిన చిత్రాలలో విలన్‌గా, కమెడియన్‌గా, ఓ మధ్య తరగతి ఫాదర్‌గా ఆయన యాక్టింగ్, డైలాగ్స్ విలనిజానికే వన్నె తెచ్చింది. 'తంబీ, వారీ' అని ఆయన తెరపై పిలిచే పిలుపు. ప్రేక్షకులకు వినసొంపు. నైజాం యాస అయినా ఆయన డైలాగ్స్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటాయి. కొంతమంది అప్రయత్నంగానే ఆయన డైలాగ్స్ చెప్పగలరు. 750 కి పైగా సినిమాల్లో ఆయన చేసిన రోల్స్ కొన్ని డైలాగ్స్ ఎప్పటికి ప్రత్యేకమే. ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు అనేదానికన్నా అందరి గుండెల్లో "కోట" కట్టుకున్నాడు అనడం కరెక్ట్. మొదట్లో హాస్యానికి సంబంధించిన పాత్రలు చేసిన తర్వాత అనుకోకుండా 'గణేష్' సినిమాలో విలన్ పాత్ర రావడం ఆ తర్వాత



ఆయనలో ఉన్న అసలు సిసలైన విలనిజం టాలెంట్ బయటపడింది. విలన్ పాత్రలంటే ఎలా ఉండాలో చేసి నిరూపించారు. ఆ సినిమా లోని డైలాగ్ ఇది "నాకైతే చార్మినారున్నంత హిస్టరున్నది". అవును నిజానికి ఆయనకు హిస్టరీ బాగానే ఉంది. ఆయన నటనకు ఫిదా కానిది ఎవరు? ఒకప్పుడు హీరోల కంటే ఎక్కువ అభిమానులు కోట గారికి ఉండేదంటే ఇది నమ్మలేని నిజం కూడా. సాధారణంగా ఒక హీరో డైలాగ్ చెప్తే ప్రేక్షకులు చప్పట్లు కొట్టడం సహజమే కానీ ఒక విలన్ డైలాగ్ చెప్తే ప్రేక్షకులు చప్పట్లు కొట్టడమనేది తెలుగు సినీ పరిశ్రమలో కోట శ్రీనివాసరావు గారికి మాత్రమే సాధ్యమైంది. అంతేకాదు అదే సినిమాలో ఒక రాజకీయ నాయకుడి డైలాగ్ చెప్పి "నేను యాభై కోట్ల కుంభకోణం చేసిన... కాదంటలే! మరి నాకైతే చార్మినార్కున్నంత హిస్టరున్నది'. అని తన విలక్షణమైన నటనతో అందరినీ మెప్పించిన ఘనుడు కోట. ప్రతిఘటన సినిమాలో "యాదగిరి" పాత్రతో ఆయన మంచి నటుడిగా గుర్తింపు రావడమే కాకుండా ఆయనకు నంది అవార్డును ఇప్పించింది. ఆ తర్వాత సినిమా 'ఆహానా పెళ్లంట' నుండి ఊహించని 'కామెడీ' అనే కోణాన్ని పరిచయం చేసి సామాన్య నటుడి నుండి అసామాన్య నటుడిగా కోట్లాది అభిమానులను సంపాదించుకున్నాడు. ప్రతి పాత్రలో ఆయన నటన ఓ అద్భుతం. ఆ తర్వాత వరుసగా విలన్ పాత్రల్లోనే మెప్పించిన ఆయన. మధ్యమధ్యలో కామెడీ మిక్స్ చేసిన విలనిజంతోనే అలరించి ప్రేక్షకులను మెప్పించాడు. కొన్ని పాత్రలకైతే కోట తప్ప మరెవరూ చేయలేరనే భావన కలిగేదంట అప్పటి దర్శకులకు. అంతెందుకు 'మనీ' సినిమాలో కామెడీ లాంటి పాత్రల్లోనైతే కోటను తప్ప మరొకరిని ఊహించుకోవడం కూడా కొంచెం కష్టమే. 'భద్రం బీకేర్ ఫుల్ బ్రదరు... భర్తగ మారకు బ్యాచిలరు' అనే సాంగ్‌లో కోట నటన వర్ణించలేనిది ఆ పాట ముమ్మాటికీ ఆయన తప్ప ఎవరూ చేయలేరు.ఆయన తర్వాత వచ్చిన కొంతమంది నటులు ప్రకాష్ రాజ్ జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు సాధించారు కానీ కోట గారు మాత్రం సాధించలేక పోయాడు. అంతకుమించిన వర్సటైల్ లక్షణాలు పుష్కలంగా ఉన్న నటుడు కోట శ్రీనివాసరావు గారికి జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు దక్కకపోవడం బాధాకరమైన విషయం. ఎక్కడో బ్యాంకులో ఉద్యోగం చేసుకుంటూ నాటకాలాడి. ఆ నాటకాల ప్రస్థానం నుండి సినిమాల్లోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా నటుడిగా ఎన్నో ఎత్తులకు ఎదిగి బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయంగానూ తన ప్రస్థానం కొనసాగించి. గణేష్ సినిమాలో "నేను బతకాలి తమ్మి బతకాలి" అన్న డైలాగ్ తో ఫేమస్ అయి. చివరికిదిగో ఇలా తన జీవితానికి టాటా చెప్పి వెళ్లిపోయారు కోట.ఆయన తన నట జీవితంలో అన్ని పాత్రలు పోషించి ఎవరికీ సాధ్యపడని రికార్డులు సాధించారు. కానీ తన కొడుకు అర్థాంతర మరణంతో తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనయ్యారు. సినిమా ప్రేక్షకులను నవ్వించిన నటులు జీవితంలో నవ్వుతు జీవించలేరనేది నమ్మశక్యం కాని నిజం. ఏది ఏమైనా కోట మృతి టాలీవుడ్ కి తీరని లోటు. కోట శ్రీనివాసరావు లాంటి వైవిధ్యభరితమైన పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించడానికి ఆయన మరోమారు నటకోటావతారం ఎత్తాల్సిందే.వ్యాసకర్త కోట దామోదర్ మొబైల్ 9391480475

## సమస్యల పరిష్కారానికి కృషి: జీడీ సంపత్ కుమార్ గౌడ్

మల్కాజిగిరి, మల్కాజిగిరిడివిజన్ లో నెలకున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీమల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన, మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని ముస్లింబస్తిలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు సీసీ రోడ్, బోర్, మంచి నీటి సమస్యలతో పాటు పిచ్చి చెట్లు తొలగించాలని కోరారు. ఆయా సమస్యలను ఆయన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనికి మైనంపల్లి హన్మంత రావు వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ చేసి ఈ సమస్యలను పరిష్కరిం చా లని అధికారులనుఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌసుద్దీన్ భాయ్, శ్రీకాంత్ ముదిరాజ్, మక్బూల్ భాయ్, ఇక్బాల్ భాయ్, చారి ఏగౌండ, అసిమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు నల్లగొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి .బిజెపి నల్లగొండ

వన్ టౌన్ అధ్యక్షులు గడ్డం మహేష్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రారావు మొదటిసారి జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నల్గొండ పట్టణ వన్ టౌన్ అధ్యక్షులు గడ్డం మహేష్ కోరారు.సోమవారం సొంత ఉమ్మడి జిల్లా వాస్తవ్యులైనటువంటి మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్ర రావు నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. కావున బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం తెలుపుతూ వారిని గౌరవప్రదంగా స్వాగతించేటందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు .అనంతరం చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం లో పాల్గొనున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు సమక్షంలో బిజెపిలోకి పెద్ద ఎత్తున బిజెపిలో చేరికలు జరగబోతున్నాయి కావున బిజెపి మరియు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని వన్ టౌన్ అధ్యక్షుడు గడ్డం మహేష్ కోరారు.

## బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

నల్లగొండ ఉమ్మడి జిల్లా బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని %ు%న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలిస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. క్యు న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్మిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే 2 కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగొని వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోటా శ్రీనివాసరావు మృతి సినీ లోకానికి, బ్రాహ్మణ సమాజానికి తీరని లోటు.

తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కోటా శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటు అని బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు వెల్లడించారు. ఆదివారం ఒక పత్రిక ప్రకటన లోవిడుదల చేశారు. 750 చిత్రాలలో నటించిన మొదటి చిత్రం ప్రాణం ఖరీదు తో కోట చిత్ర సీమలో అడుగెట్టితెలుగు, తమిళ ,కన్నడ చిత్రాలలో కూడా నటించిఖ్యాతి గడించారు. సినీ పరిశ్రమకు రాకముందు 20 సంవత్సరాల ఎనాటకారంగా లోఅనుభవం ఉన్న వ్యక్తి అని. వారు ఒక పర్యాయం విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యేగా కూడా పోటీ చేసి గెలిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ13వ తారీకు జూలై. ఉదయం నాలుగు గంటలకు స్వగృహాల్లోకన్నుమూశారు. ఈ పత్రిక ప్రకటన విడుదల చేసిన వారిలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరిలక్ష్మీనరసింహారావు రాష్ట్ర ఉపాధ్యక్షుడుకాణాలశ్యాంసుందర్రావు, ఊరే ప్రసాదరావు,దేవులపల్లి అశోక్ కుమార్ ,గూడ జయరాం, గుడా రాజేశ్వరరావు, గూడా నరసింహారావు శశాంక్ మోహన్ ,నర్వ రఘు ,దేవులపల్లి బాలచంద్ర శర్మ,గంపపారామశర్మ, గాదే జయచందర్ తదితర నాయకులు పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు.

## ఉత్తమ యోగ ట్రైనర్ గా స్వరూప రాణి

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని మాత, శిశు కేంద్రంలో మిడ్ వైఫరి గా విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆపిసర్అంబడిపుడి స్వరూప రాణి కి ఉత్తమ యోగా శిక్షకురాలు గా అవార్డు లభించింది. ఈ అవార్డ్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి భాయి చేతుల మీదుగా అందుకున్నారు..మాతా,శిశు కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆపిసర్ లతో పాటు, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇస్తూ, మెళుకువలు నేర్పిస్తూ, మరో వైపు ఖమ్మం మాతా శిశు కేంద్రం కి వస్తున్న గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాల పట్ల అవగాహన కల్పిస్తూ, యోగ ఆసనాలు, వ్యాయామాలు నేర్పించడం తో పాటు, ఆరోగ్య సూచనలు చేస్తూ, గర్భిణీ లలో మనో ధైర్యాన్ని నింపుతున్నారు. శిశు మరణాలను అరికట్టడం, సాధారణ కాన్పులు జరిగేలా అంకిత భావంతో స్వరూప రాణి చేస్తున్న కృషి నీ గుర్తించి ఈ అవార్డ్ నీ అందజేశారు. అవార్డ్ దక్కడం పట్ల ఆసుపత్రి లోని పలువురు అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది స్వరూప రాణి కి అభినందనలు తెలియజేశారు.

## వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ఈనెల 14వ తారీఖున నియోజకవర్గంలో నిర్వహించేటటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో విద్యా వైద్య రవాణా సదుపాయాలు కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీటి రంగంలో కూడా వారాబంది విధానాన్ని రద్దుచేసి రైతులకు నిత్యం సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృత్తి విద్యా కళాశాల లేదని తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి పూర్తి నిధులు కేటాయించి దానికి అనుగుణంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు .నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మోత్కూర్ ను కూడా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు .నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకుండా ఉన్నారని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు .తిరుమలగిరి పట్టణంలో మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలన్నారు మోత్కూర్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి అన్నారు .ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువత ఉపాధి కల్పించాలని కోరారు ప్రసిద్ధ పనిగిరి బౌద్ధ క్షేత్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు నియోజకవర్గంలోని అనేక అంతర్గత రహదారులు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా

## సెల్ఫీ తీసుకున్నందుకు భర్తను నీటిలోకి తోసేసింది, అప్పుడు భార్య ఏం చేసింది?



సమాజం ఎటు వెళుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. ఈ రోజుల్లో భార్యలు ఎందుకు ఇంత క్రూరంగా మారుతున్నారో అర్థం కావడం లేదు. భార్యాభర్తలు కలిసి ఉండటం ఇష్టం లేకపోతే, విడిపోవడానికి చట్టపరమైన మార్గం ఉంది.కానీ బదులుగా, వారు నేరుగా తమ భర్తలను చంపుతున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల, బైక్ నడుపుతున్నప్పుడు, వంతెన చేరుకున్న తర్వాత, భార్య తన భర్తను సెల్ఫీ తీసుకోవాలని కోరుతుంది. వారు వంతెన పక్కన బైక్ ఆపి ఫోటోలు తీయడానికి వెళతారు. కానీ అక్కడికి వెళ్ళిన తర్వాత ప్రతి సమస్యకు మంచి పరిష్కారం ఉండాలి. కానీ ఇటీవల చాలా మంది భార్యలు తమ సమస్యలను పరిష్కరించడానికి లేదా వారు కోరుకున్న జీవితాన్ని పొందడానికి తమ భర్తలను కనికరం లేకుండా చంపుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఇటీవల జరుగుతున్నాయి. ఇటీవల, కర్ణాటకలోని యాదగిరిలో ఇలాంటి సంఘటన జరిగింది. వివరాల కోసం ఒక మహిళ తన భర్తతో కలిసి బైక్ నడుపుతోంది. కృష్ణానంద్ చేరుకున్న తర్వాత, ఆ ప్రదేశం చాలా అందంగా ఉందని, సెల్ఫీ దిగుదాం అని తన భర్తతో చెబుతుంది మరియు బైక్ ఆపమని అడుగుతుంది. అప్పుడు వారిద్దరూ వంతెన పక్కనకు వెళ్లి ఫోటోలు తీయడం ప్రారంభించారు. ఇంతలో, ఎవరికి తెలుసు, ఆమె అకస్మాత్తుగా తన భర్తను వంతెన నుండి నీటిలోకి తోసేసింది. అప్పుడు ఆమె తన బంధువులకు ఫోన్ చేసి, తన భర్త ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడని ఏడవడం ప్రారంభించింది.కానీ అదృష్టవశాత్తూ, ఆ వ్యక్తి నీటిలో పడిపోయిన కొద్దిసేపటికే ఒక రాయిని పట్టుకుని తన ప్రాణాలను కాపాడుకున్నాడు. అప్పుడు స్థానికులు అక్కడికి వచ్చి తాడుతో అతన్ని పైకి లాగారు. పైకి వచ్చిన తర్వాత, అతను జారిపడి పడిపోయాడని, అతని భార్యే తనను నీటిలోకి నెట్టిందని చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీశైలంలో సింగర్ మంగ్లీ.. ఫ్యామిలీతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు..



టాలీవుడ్ ఫోక్ సింగర్ మంగ్లీ తన కుటుంబంతో కలిసి శ్రీశైలం వెళ్లింది. అక్కడి ప్రాజెక్టుతో పాటు ప్రకృతి అందాలను ఆస్వాదించింది. అలాగే శ్రీశైలం మల్లికార్జునుడు, భ్రమరాంబలను దర్శించుకుంది.అనంతరం ఇందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇవి నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.టాలీవుడ్ ఫోక్ సింగర్ మంగ్లీ ఇటీవలే ఓ వివాదంలో చిక్కుకుంది. హైదరాబాద్ శివార్లలో జరిగిన ఆమె బర్త్ డే పార్టీ లో చాలా మంది గంజాయి తీసుకుంటూ పోలీసులకు పట్టుబడడం టాలీవుడ్ లో తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.అయితే దీనిపై వివరణ ఇచ్చిన మంగ్లీ ఇప్పుడు శ్రీశైలంలో కనిపించింది. గురుపూర్ణిమ సందర్భంగా తన తల్లిదండ్రులు , సోదరితో కలిసి శ్రీశైలం జలాశయంతో పాటు అక్కడ ప్రకృతి అందాలను ఆస్వాదించింది.అలాగే భ్రమరాంబికా సమేత మల్లికార్జునుడిని దర్శించుకున్న మంగ్లీ ప్రత్యేక పూజలు చేసింది, స్వామి, అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకుంది.తన శ్రీశైలం పర్యటనకు సంబంధించిన ఫొటోలు, విశేషాలను సోషల్ మీడియాలో షేర్ చేసింది మంగ్లీ. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి. నెటిజన్లు వీటిని చూసి క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.కాగా శ్రీశైలం గుడికి వెళ్లే సమయంలో ఒక అందమైన, అరుదైన దృశ్యం మంగ్లీ కంట పడిందట. ఎప్పుడు ఆకాశంలో కనిపించే ఇంద్రధనుస్సు, కృష్ణమ్మ ఒడిలో కనిపించిందట.'ఎన్నో రంగులు విరచిమ్ముతూ, జీవితంలో ఉన్న భిన్నత్వానికి ప్రతీకగా ఈ ఇంద్రధనుస్సు కనిపించటం, ఆ దేవుని ఆశీస్సులుగా భావిస్తున్నాను' అంటూ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసింది మంగ్లీ.

## ఆ వ్యక్తికి ఎంత ధైర్యం. ఏకంగా పులులనే పిల్లిలుగా పెంచుకుంటున్నాడుగా



కళ్ల ముందు పులి కనిపిస్తే ఏంతటి ధైర్యవంతుడైనా గజ్జున వణకాల్సిందే. అక్కడ పులి కనిపిస్తే ఇక్కడి నుంచే జారుకుంటారు. అలాంటి ఓ వ్యక్తి పిల్లులను, కుక్కలను సాదుకున్నట్లు పులులను సాదుకుంటున్నాడు.వాటితో కలిసి కారులో షికారు చేస్తున్నాడు. ఆ పులులు కూడా వాటి కోసమే కేటాయించినట్లుగా దేని సీటులో అది బుద్ధిగా కుర్చుంటున్నాయి. సోషల్ మీడియలో చక్కర్లు కొడుతున్న ఆ వీడియోని చూసి నెటిజన్స్ అవాక్కవుతున్నారు.వైరల్ అవుతున్న ఈ వీడియో ఏదో పర్వత మరియు మంచు ప్రాంతం లాంటిది. ఒక కారు పార్క్ చేసి ఉంది. పులులు ఒకదాని తర్వాత ఒకటి అక్కడికి వస్తున్నాయి. ఈ దృశ్యాన్ని చూసినప్పుడు, అందరూ ఆశ్చర్యపోయారు. ఎందుకంటే ఏ వ్యక్తికైనా అంత ధైర్యం ఉండటం ప్రశంసనీయం.వీడియోలో, ఒక వ్యక్తి కారు డ్రైవింగ్ సీటులో కూర్చుని ఉండటం చూడవచ్చు. ఇంతలో, ఒక పులి అతని దగ్గరికి వచ్చి కిటికీ గుండా లోపలికి దూకుతుంది. అది లోపలికి రాగానే%ొ% వెంటనే తన సీటును లాక్కుంటుంది. కొంత సమయం తర్వాత, డ్రైవర్ కారు వెనుక తలుపు తెరుస్తాడు. మరో రెండు పులులు అవతలి వైపు నుండి పరిగెత్తుకుంటూ వచ్చి నేరుగా కారులో కూర్చుంటాయి. మూడు పులులు కారులో కూర్చున్నప్పుడు, డ్రైవర్ ఆ కారును తీసుకొని మూడు పులులతో అక్కడి నుంచి వెళ్లిపోతాడు. ఈ పులులను చూస్తే, ఇవి ఆ వ్యక్తి పెంపుడు పులులు అని అర్థమవుతుంది. ఎందుకంటే అడవిలో ఉండే పులులు ఇలా చేయడం కష్టం.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీన్ని చూసిన తర్వాత, వేలాది మంది ఆశ్చర్యపోయారు. ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. ఒక యూజర్ ఈ పులులు అతని పెంపుడు జంతువులు అయి ఉండాలి, లేకపోతే అందరూ ఇలా చేయడం సాధ్యం కాదు అని రాశారు. ఆ వ్యక్తికి ఎంత ధైర్యం ఉంది అని మరొకరు రాశారు.

# 100 రోజుల ప్రణాళికలో కూడా ఆదరణకు నోచుకోని పార్కులు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్న వైనం
- ప్రభుత్వ ఆధీనంలో లేక పార్కుల కబ్జాలకు ఆస్కారం



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో కూడా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటి పరిధిలోని కొన్ని పార్కులు ఆదరణకు నోచుకోవడంలేదు. పరిశుభ్రత, ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా మొదలు పెట్టిన 100 ఆక్షన్ ప్లాన్ ఆ దిశగా పని చేయడం లేదు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న ఏఎల్ నగర్ లే అవుట్ పార్కు గత కొన్నేండ్లుగా ఆదరణకు నోచుకోవడం



లేదు. సుమారు 2000 గజాల విస్తీర్ణంలో ఉన్నటువంటి ఈ పార్కు ప్రస్తుతం చిట్టడవిని తలపిస్తుంది. దీంతో పార్కు మందు బాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి. ప్రస్తుత మార్కెట్ లో దాదాపు 5 కోట్ల విలువ చేసే ఈ పార్కును కనీసం ఇప్పటి వరకు అధికారులు పరిశీలించి అధీనం చేసుకోలేదు. ఖాళీ స్థలాలు కంటపడితే చాలు కబ్జా చేసేందుకు సిద్ధంగా ఉన్న కబ్జారాయుళ్లు ఏదో ఒక రోజు ఈ పార్కును కబ్జా చేసిన ఆశ్చర్య పడనవసరం లేదని కొందరు ప్లాట్ల యజమానులు, స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి పార్కులపై దృష్టి సారించి మరుగున పడిన పార్కు స్థలాలను గుర్తించి, స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు అందుబాటులోకి తీసుకోని రావాలని మున్సిపాలిటీ ప్రజలు, పలువురు నాయకులు కోరుతున్నారు

రాగన్నగూడ వద్ద నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం



# అనుమతుల పేరిట అక్రమ నిర్మాణాలు!

- నిబంధనకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణాలు
- కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు
- ఇదే అదునుగా క్రింది స్థాయి సిబ్బంది చేతివాటం ?

తుర్కయాంజాల్ - ప్రభాత సూర్యుడు: ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ.. అక్రమార్కులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారి రాగన్నగూడ చౌరస్తాలో మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అనుమతుల పేరుతో సెల్లార్ నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తు భవన నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. పూర్తి స్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడం, వారంలో రెండు రోజులు మాత్రమే విధులు నిర్వహిస్తుండటంతోనే అడ్డగోలు అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సిన క్రింది స్థాయి సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ, ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడంలో గోప్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలతో కోట్లలో మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతోంది. ఎట్టి పరిస్థితుల్లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిచేదిలేదని స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రతి పబ్లిక్ మీటింగుల్లో చెబుతున్నా..అందుకు అనుగుణంగా అధికారుల తీరు మారడంలేదని స్థానికంగా విమర్శలు బాహాటంగానే వస్తున్నాయి. ఇక ముందైనా అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

అక్రమ నిర్మాణాల అంశంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చాల సీరియస్ గా ఉన్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఎమ్మెల్యే ఆదేశాలు కూడా ఉన్నాయి. సిబ్బంది కొరత, సమాచార జాప్యం కారణంగా అక్రమ నిర్మాణాలు తన దృష్టికి రావడంలో ఆలస్యమవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు. తమ దృష్టికి వస్తే తప్పక చర్యలు తీసుకుంటాం.



అమరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ

# వ్యర్థాలకు జీవం పోస్తున్న మహిళలు.. కొబ్బరి పీచుతో అందమైన అలంకరణ వస్తువులు.. చూస్తే వావ్ అనాల్సిందే..



ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ , కార్డు బోర్డ్స్ , ఆయిల్ క్యాన్స్ తో ఇంట్లో వాడుకునే వస్తువులు తయారు చేస్తునాటారు కొందరు. మరికొందరు తమ తెలివితేటలను ఆదాయ వనరుగాను మార్చుకుంటారు.ఎందుకంటే ఏ కళ అయినా పది మంది మెచ్చుకోవాలి , పది మందికి ఉపయోగపడాలి అపుడే దానికి ప్రయోజనం చేకూరుతుంది. ఆ కళాకారుడికి సైతం మంచి పేరు లభిస్తుంది. మన అందరి ఇళ్లలో కొబ్బరి కాయల నుంచి లభిస్తుంది. దాన్ని మనం పనికి రానిదిగా భావించి బయట పడేస్తాము . కానీ అల్లాంటి పీచుతో ఎన్నో అలంకరణ వస్తువులు తయారు చేయవచ్చని పాలకొల్లు ప్రాంతానికి చెందిన వ్యక్తులు భావించారు. పక్షుల గూళ్లు తయారు చేశారు.దేవుళ్ళ ప్రతిమలు, ఇంటి నమూనాలకు ఊపిరి పోస్తున్నారు. కేవలం కొబ్బరి పీచు మాత్రమే కాదు వరికంకులతో ఇంటి గుమ్మానికి కట్టుకునే తోరణాలు , కుచ్చులు తయారు చేసి విక్రయిస్తున్నారు. పూర్వం మండువా లోగిళ్ళలో వారికుచ్చులు ఎక్కువగా కనిపించేవి. పక్షులు ఆహారం కోసం వచ్చి సందడి చేసేవి. ఇపుడు పల్లెలు సైతం కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న క్రమంలో వారికంకుల కుచ్చులు ధరించి వాటిని ఇంటికి కట్టాలని ఆసక్తి వున్నా పూర్వంలా వాటిని నేర్పుగా కట్టే వ్యక్తులు దొరకడంలేదు. అలాంటి వారికి మార్కెట్లో ఇవి అందుబాటులోకి రావటం పట్ల పక్షుల ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాశమైలారంలో మరో అగ్నిప్రమాదం.. భయాందోళనలో స్థానిక ప్రజలు, కార్మికులు!



ఈ మధ్య కాలంలో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నా.. పరిశ్రమల యజమానులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే ఉన్నారు. ఇటీవల పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలి 44 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన యావత్ రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.అయితే ఈ ప్రమాదం నుంచి పూర్తి తేరుకోకముందే పాశమైలారంలో మరో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం ఉదయం ఓ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన కార్మికులు ఎక్కడిపనులు అక్కడే వదిలేసి వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు.ఆ తర్వాత వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు సహాయక చర్యలు చేపట్టింది. ప్రస్తుతానికైతే ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరిగలేదని కంపెనీ వర్గాలు తెలిపాయి.ఇండస్ట్రియల్ ఏరియాలో తరచూ అగ్ని ప్రమాదాలు జరగడంతో పరిశ్రమల్లోని భద్రతా చర్యలపై పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా కూడా అధికారులు భద్రతా చర్యలు చేపట్లేదని.. వీటిపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# 12 ఏళ్ల తర్వాత ఐఐఐటీ హైదరాబాద్‌కు కొత్త డైరెక్టర్.. వైదొలిగిన పీజే నారాయణన్



హైదరాబాద్‌లోనే అది ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీ. గత 12ఏళ్లుగా డైరెక్టర్‌గా ఒకే వ్యక్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇన్నేళ్ల తర్వాత ఆయన తన బాధ్యతల నుంచి తప్పుకోనున్నారు.ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సందీప్ శుక్లా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ఆగస్టులో సందీప్ శుక్లా కొత్త డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని గవర్నింగ్ కౌన్సిల్ ప్రకటించింది. జూలై 12న జరిగిన ఐఐఐటీ హైదరాబాద్ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఈ ప్రకటన చేసింది. ప్రస్తుత డైరెక్టర్ పీజే నారాయణన్ త్వరలో తన పదవి నుంచి వైదొలగనున్నారు. డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగి లెక్చరర్‌గా కొనసాగుతానని నారాయణన్ తెలిపారు.నారాయణన్ వైదొలగడంతో ప్రొఫెసర్ శుక్లా సంస్థ నాయకత్వాన్ని చేపట్టడానికి మార్గం సుగమం అయ్యింది. శుక్లా ప్రముఖ సైబర్ సెక్యూరిటీ నిపుణులుగా గుర్తింపు పొందారు. సైబర్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీలలో ప్రొఫెసర్ శుక్లాకు ఎంతో అనుభవం ఉంది. ప్రతిష్టాత్మకమైన ఐఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఫీల్ అవుతున్నట్లు శుక్లా తెలిపారు. సవాల్‌తో ఈ అవకాశాన్ని సమర్ధంగా నిర్వహిస్తానని చెప్పారు.c

# సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే ఘన విజయం.. శశిథరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఏమన్నారంటే..



కేరళ కాంగ్రెస్‌లో శశిథరూర్ వివాదం మరింత ముదిరింది. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి తరపున తనను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే ఘనవిజయం ఖాయమన్న థరూర్ వ్యాఖ్యలపై భగ్గుమంటున్నారు కాంగ్రెస్ నేతలు .తాను సీఎం కావాలని 28.3 శాతం ప్రజలు కోరుకుంటున్నారని ఓ సర్వేలో తేలిందని ట్వీట్ చేశారు శశిథరూర్. అయితే దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కేరళ కాంగ్రెస్ నేతలు.. ముందు ఆయన ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలంటున్నారు.శశిథరూర్ ముందు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలిశశిథరూర్ ముందు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలన్నారు సీనియర్ కాంగ్రెస్ నేత మురళీధరన్. ఒకవేళ 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి గెలిస్తే సర్వేలో టాప్‌లో ఉన్న వ్యక్తి సీఎం కాబోరని , వేరే నేతే సీఎం అవుతారని స్పష్టం చేశారు. హైకమాండ్ ఆదేశాలను ధిక్కరించి కాంగ్రెస్ అధ్యక్ష పోటీలో నిలిచినప్పటికి నుంచి శశిథరూర్ తీరుపై గాంధీ కుటుంబం తీవ్ర ఆగ్రహంతో ఉంది. తమకు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ముఖ్యమని, శశిథరూర్ వ్యాఖ్యలతో సంబంధం లేదని కేరళ కాంగ్రెస్ స్పష్టం చేసింది.ప్రధాని మోదీని తరచుగా పొగడడం థరూర్‌కు అలవాటు మారిందన్నారు కాంగ్రెస్ నేత రమేశ్ చెన్నితల. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్న థరూర్ వ్యాఖ్యలతో దేశమంతా కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని అన్నారు.వచ్చే ఏడాది ఏప్రిల్‌లో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ సమయంలో థరూర్ వ్యాఖ్యలు కాంగ్రెస్ హైకమాండ్‌కు తలనొప్పిగా మారాయి. శశిథరూర్ బీజేపీలో చేరుతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అధిష్టానంపై ఆయనపై త్వరలో వేటు వేస్తుందని అంటున్నారు. థరూర్ కూడా అదే కోరుకుంటున్నారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.ఆపరేషన్ సింధూర్‌తో పాటు విదేశాంగ విధానంలో ప్రధాని మోదీని పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు థరూర్.. కాంగ్రెస్ హైకమాండ్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికి థరూర్‌ను ఆపరేషన్ సింధూర్‌పై ప్రపంచదేశాలకు వివరించేందుకు అఖిలపక్ష బృందంలో కేంద్రం పంపించింది.

# రాజ్యసభకు కొత్తగా నలుగురు నామినేట్.. పార్లమెంటరీ ఇన్నింగ్స్ అద్భుతంగా సాగాలన్న ప్రధాని



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నలుగురు ప్రముఖులను రాజ్యసభకు నామినెట్ చేశారు. గతంలో వారు చేసిన సేవలు.. వారికున్న అనుభవాన్ని దృష్టిలో వారిని ఎంపిక చేశారు.కసబ్ కేసు ప్రాసిక్యూటర్.. ఉజ్వల్ దేవరావ్ నిగమ్, కేరళకు చెందిన సామాజిక కార్యకర్త, విద్యావేత్త సదానందన్ మాస్టర్, మాజీ విదేశాంగ కార్యదర్శి.. హర్షవర్ధన్ ష్రింగ్లా, చరిత్రకారులు, రాజకీయ శాస్త్రవేత్త డా.మీనాక్షి జైన్.. రాష్ట్రపతి నామినేట్ చేసినవారిలో ఉన్నారు. గతంలో నామినేట్ చేసిన సభ్యుల పదవీ విరమణంతో మిగిలిపోయిన ఖాళీల భర్తీ సందర్భంగా వీరిని ఎంపిక చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(%ఖ%) ప్రకారం రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక కొత్తగా రాజ్యసభకు నామినేట్ అయినవారికి మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నలుగురి గురించి మోదీ ప్రత్యేక ట్వీట్లు చేశారు.న్యాయవాద వృత్తి పట్ల ఉజ్వల్ నికమ్ చూపిన ఆదర్శప్రాయమైన అంకితభావం, రాజ్యాంగ విలువల పట్ల అచంచలమైన నిబద్ధతను మోడీ ప్రశంసించారు. తన న్యాయవాద వృత్తిలో రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడంతో పాటు సాధారణ పౌరులకు అండగా నిలిచారని కొనియాడారు. ఆయన పార్లమెంటరీ ఇన్నింగ్స్ అద్భుతంగా సాగాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా సదానందన్ మాస్టర్ చేసిన కృషిని ఈ సందర్భంగా మోదీ అభినందించారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఆయన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తుచేసుకున్నారు. ధైర్యానికి ఆయన ప్రతిరూపం అని చెప్పారు. దేశాభివృద్ధికి ఆయన కొనసాగిస్తున్న స్ఫూర్తిని బెదిరింపులు అడ్డుకోలేకపోయాయన్నారు. రాజ్యసభకు ఎంపికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.దౌత్యవేత్త, మేధావి వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా అంటూ మోదీ కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా దేశ విదేశాంగ విధానానికి కీలక సాయం అందించారు. ఆయన ప్రత్యేక దృక్పథాలు పార్లమెంటరీ కార్యకలాపాలను బాగా మెరుగుపరుస్తాయని చెప్పారు.విద్యావేత్తగా, పరిశోధకురాలుగా, చరిత్రకారిణిగా తనకు తానుగా డాక్టర్ మీనాక్షి జైన్ ప్రత్యేకతను చాటుకున్నారని మోదీ. విద్య, సాహిత్యం, చరిత్ర, రాజకీయ రంగాలలో ఆమె చేసిన కృషి విద్యారంగాన్ని సుసంపన్నం చేసిందన్నారు. ఆమెను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉందన్నారు.

# వచ్చే రెండు వారాల్లో 6 రోజులు బ్యాంకులు బంద్




వచ్చే వారం దేశంలోని వివిధ ప్రాంతాలలో 6 రోజుల బ్యాంకు సెలవులు ఉండబోతున్నాయి. వచ్చే వారం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో బెహ్ దింఖ్లామ్, హరేలా పండుగ, తిరోత్ సింగ్ వర్ధంతి, కేర్ పూజ, వారపు సెలవులు వంటి అనేక బ్యాంకు సెలవులు ఉన్నాయి.ప్రత్యేకత ఏమిటంటే, వారపు సెలవులు మినహా, అన్ని సెలవులు స్థానికంగా ఉంటాయి. వీటికి ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సంబంధం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%వాదీ×%)తో సహా భారతదేశం అంతటా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు రెండవ, నాల్గవ శనివారాలు, అన్ని ఆదివారాలు వారపు సెలవులు ఉంటాయి. దీనితో పాటు, ఈ సంవత్సరం జూలైలో మొత్తం ఏడు జాబితా చేయబడిన బ్యాంకు సెలవులు ఉన్నాయి. వచ్చే వారం ఏ రాష్ట్రంలో ఏ తేదీ సెలవు ఉంటుందో తెలుసుకుందాం.

**వచ్చే వారం బ్యాంకులకు సెలవులు:**

జూలై 14 (సోమవారం) - బెహ్ దింఖ్లాం - మేఘాలయలోని జైంతియా తెగ జరుపుకునే బెహ్ దింఖ్లాం సందర్భంగా షిల్లాంగ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.జూలై 16 (బుధవారం) - హరేలా - ఉత్తరాఖండ్‌లోని కుమావున్ ప్రాంతం మరియు హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో జరుపుకునే హరేలా పండుగ సందర్భంగా డెహ్రాడూన్‌లోని బ్యాంకులు మూసివేయబడతాయి.జూలై 17 (గురువారం) షిల్లాంగ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఖాసీ ప్రజల ముఖ్యులలో ఒకరైన తిరోత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బ్యాంకులకు సెలవు.జూలై 19 (శనివారం) - కేర్ పూజ - త్రిపురలో జరుపుకునే కేర్ పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులు మూసివేయబడతాయి.జూలై 20 (ఆదివారం) - భారతదేశం అంతటా బ్యాంకులు మూసి ఉంటాయి.జూలై 26 (శనివారం) - నాల్గవ శనివారం కారణంగా భారతదేశం అంతటా బ్యాంకులకు సెలవు.జూలై 27 (ఆదివారం) - సాధారణంగా భారతదేశం అంతటా బ్యాంకులు మూసి ఉంటాయి.జూలై 28 (సోమవారం) - ద్రుక్పా త్షే-జే - ద్రుక్పా త్షే-జే కోసం గాంగ్‌టక్‌లోని బ్యాంకులు బంద్. ఇది టిబెటన్ చంద్ర క్యాలెండర్‌లోని ఆరవ నెల నాల్గవ రోజున వచ్చే బౌద్ధ పండుగ.అయితే ఈ బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించవు. ఆయా రాష్ట్రాల్లో పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి బ్యాంకులు మూసి ఉంటాయని గమనించండి.

# నెయ్యితో దీపం.. కంటి సమస్యలను నయం చేసే ఆలయం.. పురాణాల ప్రకారం విశిష్టత ఏమిటంటే..





భారతదేశంలో దృష్టి సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయం చేయడానికి ప్రసిద్ధి చెందిన ఒక ఆలయం ఉందని మీకు తెలుసా? అవును! ఈ ఆలయం పురాతనమైనది. ఆ ఆలయం పేరు వెల్లీశ్వరర్ ఆలయం.ఇది చెన్నైలోని మైలాపూర్‌లో ఉంది. ఇది భక్తులను ఆకర్షించే ఆలయం. ఈ భక్తుల్లో కొందరు తమ కంటి సమస్యలు నయమవుతాయనే నమ్మకంతో హృదయపూర్వకంగా ప్రార్థన చేయడానికి వస్తారు. ఈ ఆలయం శివుడికి అంకితం చేయబడింది. ఇక్కడ శివుడిని వెల్లీశ్వరర్‌గా పూజిస్తారు.భక్తులు ఈ ఆలయంలో నెయ్యి దీపాలు వెలిగిస్తారు, పువ్వులు అర్పిస్తారు. పూజలు చేస్తారు. ఇక్కడ ఉన్న శివుడు తన భక్తుల భక్తి, నిజాయితీకి సంతోషిస్తే.. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న భక్తుడికి సహాయం చేసే అవకాశం ఉందని నమ్మకం. అయితే కంటి సమస్యకు పరిష్కారం కోసం ఈ ఆలయానికి రావడం వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే స్వామి ఆశీర్వాదం కోసం ఇక్కడికి రావడం వల్ల త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

**ఆలయం గురించి వివరాలు:**

ఈ ఆలయంలో శివుడు, అతని భార్య దేవత కామకాశి అమ్మన్ పూజించబడతారు.ఈ ఆలయాన్ని శుక్ర స్థలంగా పరిగణిస్తారు. అంటే ఇది నవగ్రహాలో ఒకటైన శుక్ర గ్రహంతో ముడిపడి ఉంది.ప్రేమ, సంబంధాలు, అందం, సృజనాత్మకత, సంపదకు సంబంధించిన శుక్ర గ్రహ ప్రతికూల గ్రహ ప్రభావాల నుంచి ఉపశమనం పొందడానికి భక్తులు ఇక్కడికి వస్తారు.ఈ ఆలయం సాంప్రదాయ ద్రావిడ శైలి నిర్మాణాన్ని కలిగి ఉంది. ఇది క్లిష్టమైన శిల్పాలతో అలంకరించబడిన ప్రముఖ గేట్‌వే టవర్‌ను కలిగి ఉంది.ఈ ఆలయంలో వెల్లేశ్వరుడు, కామాక్షి అమ్మన్, గణేశుడు, మురుగన్, నవగ్రహాలు ముఖ్యంగా శుక్ర గ్రహానికి అంకితం చేయబడిన ఆలయం ఉంది.పురాణాల కథ ఏమిటంటేఅసురుల గురువు శుక్రాచార్యుడు వామన అవతారం ఎత్తినప్పుడు తన దృష్టిని కోల్పోయాడు. దుఃఖంతో కుంగిపోయిన ఆయన శివుడిని ప్రార్థించాడు. ఇలా మైలాపూర్‌లోని ఆలయం ఉన్న ప్రదేశంలో తన దృష్టిని తిరిగి పొందడానికి తీవ్రమైన తపస్సు చేశాడు. అతని భక్తికి సంతోషించిన శివుడు శుక్రుడికి దృష్టిని పునరుద్ధరించాడు. అందువల్ల, శివుడిని వెల్లేశ్వరర్ అని అంటారు. వెల్లి అంటే శుక్రుడు, ఈశ్వరుడు అంటే శివుడు అని అర్థం.నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.

# కూలిన టెంట్లు.. విరిగిన కుర్చీలు. పాలకుర్తి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విబేధాలు



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ లో గ్రూప్ వార్ తరాస్థాయికి చేరింది. ఝాన్సీ రెడ్డి, తిరుపతి రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విబేధాలు రాజుకున్నాయి.తాజాగా తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తిరుపతిరెడ్డి వర్గీయులు టెంట్లు కూల్చివేసి కుర్చీలు ధ్వంసం చేశారు. చెర్లపాలెం గ్రామానికి చెందిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డిని పిలవకపోవడంతో తిరుపతి రెడ్డి వర్గం భగ్గుమంది. చిన్నమ్మ ఝాన్సీరెడ్డి మరియు తిరుపతిరెడ్డి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.గ్రామాల్లో స్థానిక సమరం షురూ అయ్యింది. సన్నాహక సమావేశాల్లో కార్యకర్తలు ఆవేశానికి లోనవుతున్నారు. కుర్చీలు గాల్లోకి లేస్తున్నాయి.. టెంట్లు, షామియానాలు.. కూలుతున్నాయి. అంతర్గత విబేధాలు ఒక్కసారిగా భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలు అనుచరులు బాహాబాహీకి దిగడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో కొద్ది రోజులుగా పార్టీ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, సీనియర్ నేత, తొర్రూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి మధ్య ఆదిపత్య పోరు కొనసాగుతోంది.పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి బదులుగా ఆమె అత్తగారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ఆధిపత్యం శృతి మించుతోందని తిరుపతిరెడ్డి కొంతకాలంగా ఆరోపిస్తూ వస్తున్నారు. పాలకుర్తిలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారని ఇటీవల ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నో ఇబ్బందులు పడి పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ క్రమంలో ఒకే పార్టీకి చెందిన రెండు వర్గాలు తాజాగా గర్షణ పడటం రాజకీయంగా సంచలనంగా మారింది.


# రాష్ట్రంలో దారుణం.. బీజేపీ లీడర్ దారుణ హత్య!





బీహార్‌లో దారుణం చోటు చేసుకుంది. బీజేపీ నాయకుడు సురేంద్ర కేవట్‌ను అర్ధరాత్రి దారుణంగా కాల్చి చంపారు దుండగులు. షేక్‌పుర గ్రామంలో పొలం పనిచేస్తుండగా ఈ దాడి జరిగిం .మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దోషులు పరారీలో ఉండగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పాట్నాలో వరుస హత్యలు జరగడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏం చేస్తుందని ప్రశ్నించారు ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్. ఈ ఘటనను జేడీయూ-బీజేపీ ప్రభుత్వంలో జంగిల్ రాజ్‌కు నిదర్శనంగా పేర్కొన్నారు.

# ఆమెకు మంత్రి పదవి... వైసీపీకి ఇక చుక్కలేనా ?



ఏపీలో ఇపుడు మంత్రివర్గంలో మార్పులు చేర్పులు అన్న దాని మీదనే పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. చాలా మంది జాతకాల మీద సోషల్ మీడియా విశ్లేషణలు ఎక్కువైపోయాయి.కూడికలు తీసివేతలు కూడా వారే చేస్తూ లిస్టులను రిలీజ్ చేస్తున్నారు. ఇది ట్రెండింగ్ మారుతోంది కాబట్టి ఎవరు ఉంటారు ఎవరు ఊడతారు, వారి ప్లేస్ లో కొత్తగా వచ్చే వారు ఎవరు అన్నది అయితే పెద్ద ఎత్తున డిస్కషన్ గా సాగుతోంది.ఇదిలా ఉంటే చాలా జిల్లాలలో మంత్రులుగా అనీక మంది పేరులు వినిపిస్తున్నాయి. కానీ ఒక పేరు అయితే తర్కానికి దగ్గరగా ఉంది. పైగా ఈ మధ్యనే ఆమె వర్సెస్ వైసీపీ హాట్ ఇష్యూ కూడా జరగడంతో ఏపీ వ్యాప్తంగా ఆ పేరు మారుమోగింది. ఇంతకీ ఆమె ఎవరో కాదు, నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఆమె తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు.ఇక నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ఫ్యామిలీకి ఉన్న పట్టు అందరికీ తెలిసిందే. మరో వైపు ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నెల్లూరు ఎంపీగా లోక్ సభలో గెలిచి జిల్లా రాజకీయాల్లో అతి ముఖ్యుడిగా ఉంటున్నారు. ఆయన వాస్తవానికి తన సతీమణి ప్రశాంతి రెడ్డికి మొదట్లోనే మంత్రి పదవిని ఆశించారు. కానీ అది జరగలేదు ఇపుడు అనేక ఈక్వేషన్లు చూసుకుంటే ప్రశాంతి రెడ్డికి మంత్రి పదవి కంఫర్మ్ అని అంటున్నారు.ఎపుడు కేబినెట్ లో మార్పు చేర్పులు జరిగినా కూడా ఇది తథ్యమని అంటున్నారు. ఆమె గత ఏడాదిగా కోవూరు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆర్ధికంగా కూడా బలంగా ఉండడంతో ప్రభుత్వంతో సంబంధం లేకుండా చాలా సమస్యలను తమ ట్రస్టు ద్వారా తమ ద్వారానే పరిష్కరిస్తున్నారు. అంతే కాదు ఆమె టీడీపీ అధినాయకత్వం దృష్టిలో కూడా మంచిగానే ఉన్నారు. ఆమెకు పార్టీ చేయించిన అధ్యయనాలలో మంచి మార్కులే పడ్డాయని అంటున్నారు.ఇక లేటెస్ట్ గా చూస్తే కనుక కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వర్సెస్ ప్రశాంతి రెడ్డిగా వార్ సాగుతోంది. కోవూరు విషయానికి వస్తే అది వైసీపీకి కంచుకోట లాంటి సీటు. ఇక ప్రసన్నకుమార్ రెడ్డికి తన వారసత్వంగా దక్కిన సీటు ఇది నల్లపురెడ్డి కుటుంబానికి ఈ నియోజకవర్గం కట్టుబడి ఉంది. ఇపుడు ప్రశాంతి రెడ్డి అక్కడ పాగా వేశారు. ఆమె మరింత బలపడడమే కాదు ఆ సీటుని శాశ్వతం చేసుకోవాలని చూస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆమెని మంత్రిని కనుక చేస్తే ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా వైసీపీకి కోవూరుతో పాటు జిల్లా మొత్తం మీద చుక్కలు చూపించినట్లు అవుతుందని అంటున్నారు. దాంతో ఆమె పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె మీద అనుచితమైన వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యే చేశారు అన్న దాని మీద టీడీపీ సహా కూటమి అంతా ఒక్కటిగా నిలిచి మద్దతు ఇచ్చింది. ఇపుడు ఇది చాలదన్నట్లుగా ఏకంగా ఆమెనే మంత్రిగా చేసి జిల్లాకు పంపిస్తే వైసీపీకి చుక్కలు కనిపిస్తాయని అంటున్నారు.

ప్రభాత సూర్యుడు


సంపాదకీయం


# ప్రగతికి కులవ్యవస్థే అడ్డుగోడ

## (విశ్లేషణ)

'ఎస్సి, ఎస్టి, ఒబిసి ఎక్కడైతే కొన్ని హక్కులు అనుభవిస్తున్నారో అక్కడి నుంచి వారిని తొలగించే ప్రయత్నం జరుగుతున్నది. అందులో భాగంగానే పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు. దీనిని కేవలం ప్రైవేటైజేషన్ అనుకోవద్దు. ఇది డీ దళత్ ఫికేషన్, డీ ఒబిసి ఫికేషన్ అనాలి. ఎందుకంటే ఆయా వర్గాలను అవకాశాల నుంచి దూరం చేస్తున్నారు" అని కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, రాహుల్ గాంధీ తన అభ్రిప్రాయాన్ని వెల్లడించారు. గత నాలుగు రోజుల క్రితం ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థులతో అదే క్యాంపస్‌లో కలుసుకొని మాట్లాడుతూ, "మీరు ప్రతి చోటా భాగస్వామ్యం గురించి, అవకాశాల గురించి మాట్లాడుతున్నారు. వాటిని కల్పించే అధికారం గురించి మాట్లాడాలి. కేవలం అవకాశాల గురించి ఆలోచిస్తే ప్రయాజనం లేదు. ఉదాహరణకు విద్యార్థులుగా ఎస్సి, ఎస్టి, ఒబిసిలు చాలా మంది ఉన్నారు. కానీ ప్రొఫెసర్లలో ఎవ్వరూ లేరని మీరే చెబుతున్నారు. అటువంటిప్పుడు మీరు సరైన మార్గదర్శకత్వం పొందలేరు" అని తన సమాధానంలో రాహుల్ చెప్పారు. ఈ సంభాషణ ఇప్పుడు చాలా చోట్ల చర్చనీయాంశంగా మారింది. అదే విధంగా మరొక విషయాన్ని రాహుల్‌గాంధీ, ప్రత్యేకంగా పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక వనరులున్న రంగాలు ముఖ్యంగా కార్పొరేట్లు, కాంట్రాక్టు పనుల కేవలం కొన్ని సెక్షన్ల చేతుల్లో ఉన్నాయని, ఈ విషయం లెక్కలతో సహా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో తేలిందని కూడా ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ పేర్కోన్నట్లు ఎస్సి, ఎస్టి ఒబిసిలకు అవకాశాలను అందకుండా చేయడం, నిర్ణయాధికారం కలిగిన పదవుల్లో, హెూదాల్లో వారికి స్థానం కల్పించకపోవడం వల్ల ఈ వర్గాలు రోజురోజుకు ఇంకా ఇంకా దిగజారిపోతున్నాయి. ఇది వాస్తవం. ముఖ్యంగా జ్ఞానానికి, ఆర్థిక రాజకీయ అధికారానికి దూరంగా ఉంచే ప్రక్రియ గత రెండు వేల ఏళ్ళుగా కొనసాగుతున్నది. భారతదేశ చరిత్రను మనం చాలా సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే ఈ విషయాలు మనం అర్థం కాగలవు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాజ్యం ఏలుతున్నది కుల వ్యవస్థ రక్షకులు మాత్రమే. తాము ఏ స్థానంలో ఉన్నామో ఆ స్థానాలనకు ప్రమాదం వాటిల్లకుండా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మనువాదం అనేది నాటికి, నేటికీ ఆధిపత్యంలోనే ఉన్నది. కొంత మంది మేధావులు మనుధర్మాన్ని మానవ ధర్మంలో రాజనీతి, ఆర్థిక శాస్త్రంగా పేర్కొంటూ, దానిని విమర్శించిన వాళ్ళ మీద మూకుమ్మడి దాడులు చేస్తున్నారు. కొన్ని సార్లు భౌతికంగా కూడా దాడులకు పాల్పడుతున్నారు. అయితే ఇప్పుడు ఆర్థిక వనరులకు, జ్ఞాన సముపార్జనకు, రాజకీయ హక్కుగా అవకాశం కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మనుధర్మంలో ఆ రోజు అంటరాని కులంగా చెప్పుకున్న చంథాల జాతికి పెట్టిన ఆంక్షలను పరిశీలిస్తే మనకు ఈ కుల వ్యవస్థ వేదాలు ప్రబోధించే వర్ణవ్యవస్థ ఈనాటికి మరొక రూపంలో ఉనికిలోనే ఉన్నది. 'చంథాల, స్వపక జాతులు ఊరి బయటనే ఉండాలి. చనిపోయిన జంతువుల మాంసాన్నే తినాలి. శవాల మీద వస్త్రాల ధరించాలి. వీరిని ఎవరూ తాకకూడదు. ఎటువంటి ఇళ్ళు, జాగా ఉండడానికి లేదు. శ్మశానాలలోనే నివసించాలి" ఇది చాలా స్పష్టంగా మనుస్మృతిలో పేర్కొన్నారు. అంటే ఒక రకంగా వీరికి ఎటువంటి జ్ఞానం, వనరులు ఉండడానికి వీలు లేదు. శూద్రులు విషయానికొస్తే, వీళ్ళు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలకు సేవ చేయడమే వీరి పరమావధి. చదువు, ఇతర విశ్వ విజ్ఞానం వీరు నేర్చుకోకూడదు. వీరికి ఎవ్వరూ బోధించకూడదు. ఇందులో వృత్తి పని వారి సేవలుంటాయి. వారి శ్రమతో మిగతా మూడు కులాలను సేవించాలి. నైపుణ్యం కలిగిన వృత్తి పని వారు ఉన్నప్పటికీ, వాటి ఆదాయ వనరుల మీద వారికి అంతగా హక్కులుండవు. అదే నేటికీ కొనసాగుతున్నది. ముఖ్యంగా భూమి, ఆర్థిక వనరులు వీరికి అందాల్సిన స్థాయిలో అందడం లేదు. ముఖ్యంగా దళితుల విషయానికొస్తే, పురాతన కాలం నుంచి ఎన్నో నిషేధాలు, ఆంక్షలు ఎదుర్కొనప్పటికీ, వాటిని అధిగమించి జీవిస్తూ ఈ సమాజాభివృద్ధికి పాటు పడుతూనే ఉన్నారు. భూమిని సాగు యోగ్యంగా చేసి, నీటి వనరులను సృష్టించి, వాటిని నిర్వహించి వ్యవసాయానికి తమ రక్తాన్ని, చెమటను అందించిన దళితులు ఇప్పటికీ భూమిని హక్కుగా పొందలేకపోతున్నారు. ఇప్పటికే ఉన్న భూములను కోల్పోతున్నారు. అంతేకాకుండా సమాజంలో సమాన హక్కులు ఉండాలని ఎన్నో ఏళ్లు ఎంతో మంది పోరాడి ఒక మార్గానికివస్తే ఆ హక్కు అందుకుందామంటే, అవి నిరుపయోగంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎస్సి, ఎస్టి, బిసిలు ఏ అవకాశాలను అందుకుందామని వస్తే అవి నిరుపయోగం అవుతున్నాయి. కొన్నికులాలు వీళ్లతో భాగస్వామ్యం పంచుకోలేక మరో ప్రపంచాన్ని సృష్టించుకుంటున్నారు. ఉదాహరణకు, **1950** రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత చట్టపరంగా అందరికీ ఒకే బడిలో చదువుకునే అవకాశం వచ్చింది. అయితే అది ఎంతో కాలం సాగలేదు. ఇరవై సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం నిర్వహించే పాఠశాలలు, కళాశాలల నుంచి వెళ్లిపోయి తమ కోసమేనన్నట్టుగా ప్రైవేటు విద్యా వ్యవస్థలను నెలకొల్పుకున్నారు. సర్కారు విద్యా సంస్థల్లో ఎస్సి, ఎస్టి, కొన్ని బిసి కులాల పిల్లలకు పరిమితమయ్యాయి. ఒకనాడు విశ్వవిద్యాలయాలు అన్ని కులాల విద్యార్థులు చదువుకునేవారు. ఇప్పుడు ప్రభుత్వం నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలు ఎస్సి, ఎస్టి, కొన్ని బిసి కులాలకే పరిమితం. సర్కారు విశ్వ విద్యాలయాలు నిధులు, సిబ్బంది, ఆధునిక వసతులు ఉండవు. ఆధిపత్య కులాలు చదువుకునే ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో అత్యాధునిక వసతులు ఉంటాయి. అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అందరూ ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లేవారు. అప్పుడు అవి సమర్థవంతంగా పని చేసేవి. అక్కడికి కింద కులాలవాళ్లు, తక్కువ కులాల వాళ్లు రావడం మొదలై వాళ్లు పడుకునే మంచాల మీద తాము పడుకోవడం నీచమని భావించి ప్రైవేటు వైద్య వ్యవస్థను తీసుకొచ్చారు. దానితో ప్రభుత్వ వైద్యశాలలు పనికి రాకుండా పోయాయి. ఈగలు, దోమలు, పనికిరాని పరికరాలు, పని చేయని వైద్యుల స్థావరాలుగా మారిపోయాయి. అదే విధంగా పబ్లిక్ రంగ సంస్థలు. ఎంతో కొంత చదువుకొని ఉద్యోగాలకు వస్తే **1970** ప్రాంతం వరకు అన్ని ప్రైవేటు పరిశ్రమలే. **1970** తర్వాత అప్పటి ప్రధాన మంత్రి చాలా రంగాల్లో పబ్లిక్ రంగ సంస్థలను నెలకొల్పింది. అందులో రిజర్వేషన్లు ఉండడం వల్ల ఎస్సి, ఎస్టిలు ఉద్యోగాలు పొందారు. కాని ఆ సంబరం ఎక్కువ కాలం లేదు. **1970** తర్వాత ఆర్థిక సంక్షోభం పేరు చెప్పి ప్రైవేటు రంగానికి గేట్లు తెరిచారు. **2000** సంవత్సరం తర్వాత పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వేగం పెంచారు. ఇప్పుడు అది మొత్తం పబ్లిక్ రంగ సంస్థ అనే పదం లేకుండా చేస్తునానరు. దీనితో తేలేదేమిటంటే, కుల వ్యవస్థ ప్రతిపాదించిన నిచ్చెన మెట్ల వ్యవస్థ అదే గ్రేడింగ్‌ను కొనసాగిస్తున్నది. సమాజంలో ఉన్న చట్టాలు, రాజ్యాంగ హక్కులు అన్ని కుల వ్యవస్థ శక్తి ముందు, మనుస్మృతి ప్రభావం ముందు దూదిపింజల్లా తేలిపోతున్నాయి. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ఈ దేశంలో కుల వ్యవస్థను నిర్మూలించకుండా ఎటువంటి ప్రగతి అనుకున్న స్థాయిలో సాధించలేమని తేలుతున్నది.

# ఏ రాష్ట్రానికి ఎంత తీర ప్రాంతం ఉంది? అతి ఎక్కువ దేనికో తెలుసా.?






మూడు వైపుల నీరు ఓ వైపు భూమి కలిగి ఉన్న కారణంగా మన భారతదేశాన్ని ద్వీపకల్పం అంటారు. దేశంలో మొత్తం 7516.6 కిలోమీటర్ల తీరప్రాంతం కలిగి ఉంది. అయితే ఈ రాష్ట్రం ఎంత కలిగి ఉంది.? అతి ఎక్కువ తీరప్రాంతం కలిగి ఉన్న రాష్ట్రం ఏంటి.? ఈరోజు ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం. 7 కిలోమీటర్లు ఉంది. ఎక్కువ సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న తీరం 973.7 కి. మీ. గుజరాత్ రాష్ట్రంలో దేశంతో అతి ఎక్కువ సముద్ర తీర ప్రాంతం కలిగి ఉంది. ఇది మొత్తం 1214.7 కిలోమీటర్లు ఉంది. ఎక్కువ సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న తీరం 973.7 కి. మీ. సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో 906.9 కిలోమీటర్లతో దేశంలో మూడో స్థానంలో ఉంది తమిళనాడు రాష్ట్రం.

కేరళను దేవతల భూమిగా పిలుస్తారు. ఈ సుందరమైన రాష్ట్రంలో 569.7 కిలోమీటర్ల సి షోర్ ఉంది. ఇది నాలుగో తీర ప్రాంతం రాష్ట్రం. జగన్నాథుడి నేల ఒడిశా రాష్ట్రం మొత్తం 476.4 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగి ఉంది. ఈ రాష్ట్రానిది ఐదో స్థానం. శ్రీ కృష్ణ దేవరాయలు ఏలిన గడ్డ కర్ణాటక రాష్ట్రం మొత్తం 280 కిలోమీటర్ల తీర ప్రాంతం కలిగి ఉంది. ఈ రాష్ట్రాన్ని ఐటీ క్యాపిటల్ అఫ్ ఇండియా అంటారు. గోవా 160.5 కిలోమీటీర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. అయితే ఇది కేంద్రపాలిత ప్రాంతం డామన్ దయ్యూ తో కలుపుకొని ఉంది. కాళీ నిలయం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 157.5 కి. మీ. తీర ప్రాంతం ఉంది. ఇదే దేశంలో అతి తక్కువ తీరం కలిగి ఉన్న రాష్ట్రం. యూనియన్ టెరిటరీలైన అండమాన్ నికోబార్ దీవులు 1962.0 కి.మీ. ఉండగా ఇది దేశంలో అతి ఎక్కువ తీరప్రాంతం కలిగిన ప్రదేశంగా నిలిచింది. లక్షదీప్ దీవులు 132.0 కి.మీ., పాండిచ్చేరి 30.6 కి.మీ. తీర ప్రాంతం కలిగి ఉన్నాయి.

# మీరూ ఇన్ స్టా రీల్స్‌కు బానిసయ్యారా?

# ఈ అలవాటును సులువుగా వదిలించే చిట్కాలివిగో..



కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా?.. నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి టైమ్‌ను, కెరీర్‌ను తినేస్తుంది. ఇందులో ఇన్‌స్టా రీల్స్ పిచ్చి నానాటికీ ముదిరిపోతుంది. రీల్స్ మోజులో ఎందరో యువత ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. నిజానికి రీల్స్ వినోదంలో ఒక భాగం మాత్రమే. గతంలో జనం టీవీ చూస్తూ సమయం గడిపేవారు. ఇప్పుడు రీల్స్ చూస్తూ తమ సమయాన్ని గడుపుతున్నారు. కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా? అయితే ఈ అలవాటును మానుకోవడానికి ఈ కింది చిట్కాలను ట్రై చేయండి..

### రీల్స్ చూసే అలవాటును తగ్గించుకోవడానికి నిపుణుల చిట్కాలు..

**సమయ పరిమితి**

రీల్స్ చూడటానికి సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. కొంతమంది రీల్స్‌ను 5 నిమిషాలు చూస్తారు. కానీ మరికొందరు గంటల తరబడి రీల్స్ చూస్తూ గడుపుతారు. కాబట్టి ముందుగా సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ప్రతిరోజూ 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే రీల్స్ చూడాలి అనే పరిమితిని మీకు మీరే నిర్ణయించుకోవాలి. అంతకంటే ఎక్కువ రీల్స్ చూడకండి. ఫోన్‌లో సోషల్ మీడియా నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి. మీ స్నేహితులు రీల్స్ షేర్ చేస్తే, సోషల్ మీడియాను మళ్లీ మళ్లీ తనిఖీ చేయాల్సి ఉంటుంది. అందుకే నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి.

**కొత్త అలవాట్లను అలవర్చుకోండి**

చాలా మంది తమ ఖాళీ సమయంలో రీల్స్ చూస్తారు. కానీ రీల్స్ చూడటానికి బదులుగా, ఖాళీ సమయంలో పుస్తకాలు చదవడం, పాటలు వినడం, డ్రాయింగ్ వేయడం, ఆటలు ఆడటం వంటి కార్యకలాపాలను ప్రాక్టీస్ చేయాలి. ఇది రీల్స్ వ్యసనం నుంచి బయటపడటానికి కూడా మీకు సహాయపడుతుంది.

**మొబైల్ డేటాను ఆఫ్ చేయండి**

మీ మొబైల్ డేటాను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచుకోకండి. ముఖ్యంగా మీరు కుటుంబం, స్నేహితులతో ఉంటే డేటాను ఆఫ్ చేసి, మీ ఫోన్‌ను మీకు దూరంగా ఉంచాలి. ఇది రీల్స్ చూడటం నివారించి, సమయాన్ని ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది.

**డిజిటల్ డిటాక్స్ సాధన చేయాలి**

వారానికి ఒక రోజు సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండండి. దీనిని డిజిటల్ డిటాక్స్ అంటారు. వారంలో ఒక రోజున, మీరు మీ మొబైల్‌కు దూరంగా ఉండాలి. ఆ రోజు మొత్తం మీ కుటుంబం లేదా స్నేహితులతో బయటకు వెళ్లి వారితో కొంత సమయాన్ని గడపండి. ఇలా చేయడం ద్వారా క్రమంగా రీల్స్, మొబైల్ వ్యసనాన్ని వదిలించుకోవచ్చు.

**ఫోన్‌ను దూరంగా ఉంచండి**

మీ ఫోన్‌ను వీలైనంత వరకు మీ నుండి దూరంగా ఉంచడానికి ప్రయత్నించండి. మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే, మీరు దాన్ని పదే పదే ఆన్ చేసి రీల్స్ చూసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ మొబైల్ ఫోన్‌ను దూరంగా ఉంచండి. అవసరమైనప్పుడు మాత్రమే దాన్ని ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

# బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం.. డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి. అయితే, గోధుమ రంగు మచ్చలు ఉన్న చిటా అరటిపండ్లను మాత్రం తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండుపై ఉన్న ఈ గుర్తులు అరటిపండులోని స్టార్చ్ సహజ చక్కెరగా మారిందని సూచిస్తాయి.. అదనపు సహజ చక్కెర మధుమేహ రోగులకు హానికరం. ఈ ప్రత్యేక విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా అరటిపండ్లను మీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


# ఒక్క లవంగం మీ జీవితాన్నే మార్చేస్తుంది.. ఎలా అంటే?






లవంగం ఆరోగ్యానికి చాలా మంచిది. సుగంధ ద్రవ్యాలలో ఒక్కటైన దీనిని ప్రతి రోజూ ఒకటి తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంట. ముఖ్యంగా ఇది మిమ్మల్ని ఆసుపత్రి వైపుకు మల్లకుండా చేసి మీ జీవితాన్నే ఆనందంగా మార్చుతుందంట. కాగా, అది ఎలానో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ప్రతి ఒక్కరి వంట ఇంట్లో ఉండే దినుసుల్లో లవంగాలు ఒకటి. దీనిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయంట. అయితే ఈ లవంగాన్ని ప్రతి రోజూ ఉదయం ఒకటి నమలడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరానికి చాలా మేలు చేస్తాయంట.

ప్రతి రోజు ఒక లవంగాన్ని నమలడం వలన ఇది కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. అలాగే, లవంగం డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుందంట. ఇందులో ఉండే ఔషధ గుణాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటం వలన ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపు సమస్యలను తగ్గిస్తుంది. అదే విధంగా కాలేయ పనితీరును మెరుగు పరిచి, ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుందంట.

ప్రతి రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది రక్తంలోని చక్కెరను నియంత్రణలో ఉంచుతుందంట. ఇందులో ఉండే నైగ్రిస్ అనే సమ్మేళనం రక్త కణాలలోని చక్కెరను తొలిగించి, ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాల పనితీరును మెరుగు పరుస్తుందంట. ముఖ్యంగా టైప్ 2 మధుమేహాన్ని తగ్గిస్తుందంట. అందుకే మధుమేహ వ్యాధి గ్రస్తులు రోజూ ఒక లవంగం తీసుకోవడం చాలా మంచిదంట.

రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది నోటిలో, పేగులలోని జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని మెరుగు పరిచి, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. అలాగే దీనిని మీరు ఆహారంలో



చేర్చుకోవడం వలన కూడా కడుపు సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగించి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుందంట.

ఎముకల ఆరోగ్యానికి లవంగం చాలా మంచిదంట. అందువలన ప్రతి రోజూ ఉదయం ఒక లవంగం తీసుకోవడం వలన ఇది ఎముకలను బలంగా తయారు చేస్తుందంట. అంతే కాకుండ దంత ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిదంట. లవంగం నమలడం వలన ఇది చిగుళ్ల సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుందంట.

# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?





ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.



ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్‌ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా



కాపాడుతుందంట.

మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

### మొహమాటంతో ఎవరేపని చెప్పినా 'నో' చెప్పలేకపోవతున్నారా?

# జాగ్రత్త.. మీకు పీకల్లోతు కష్టాలు తప్పవంతే..

ఎవరైనా ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా మొహమాటంతో 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా.. కొంత మందికి కాస్త మొహమాటం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎవరైనా సహాయం అడిగినప్పుడు, లేదంటే ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా భయపడిపోయి అన్ని పనులను నెత్తిన వేసుకోవడం వల్ల ఇతరులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.

అందుకే ప్రతిదానికీ 'ఎస్'అని చెప్పే ఈ అలవాటుకు వెంటనే గుడ్ బై చెప్పాలి. ఒక వేళ ఇలా చెప్పలేకపోతే లేనిపోని సమస్యలను మనకు మనమే కొని తెచ్చుకుంటున్నట్లు అవుతుంది. కాబట్టి వర్క్ ప్రదేశాల్లో అయినా, మన వ్యక్తిగత జీవితాల్లో అయినా 'వద్దు' అని చెప్పాల్సిన సందర్భాల్లో ఖచ్చితంగా చెప్పేయాలి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా 'నో' చెప్పాలి. 'నో' అని చెప్పే అలవాటును పెంపొందించుకోవడం ఎందుకు ఇంత ముఖ్యమో ఇక్కడ తెలుసుకుందాం..

**నో చెప్పడం ఎంత ముఖ్యమో మీకు తెలుసా?**


నో చెప్పే అలవాటును పెంపొందించుకోవడం వల్ల మీ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరగడమే కాకుండా, ఇతరులు మిమ్మల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది. అందుకే "నో" చెప్పడం చాలా ముఖ్యం.

**మీ విలువను పెంచుతుంది**

ప్రతిదానికీ 'ఎస్' అని చెప్పడం మంచి అలవాటు కాదు. మీ సౌలభ్యం ప్రకారం కొన్ని సందర్భాల్లో నో చెప్పడం కూడా నేర్చుకోవాలి. ఇది మీ విలువను, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

**ఒత్తిడిని నివారించవచ్చు**

మీరు బిజీగా ఉన్నప్పుడు.. ఎవరైనా వచ్చి నా కోసం ఈ పని చేయగలరా? అని అడిగితే మీరు 'ఎస్' అని చెబితే మీ పని ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అధికంగా వర్క్ ఉన్నప్పుడు.. ఎవరు అడిగినా సరే 'నో' అని చెప్పండి. ఇది మీ మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.




**ఆత్మవిశ్వాసం**

ప్రతిదానికీ ఎస్ లేదా నో అని చెప్పడం కూడా కాదు. కొన్ని సందర్భాల్లో కాదు అని చెప్పడం నేర్చుకోవాలి. ఇలా మీరు మీ స్వంత నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

**ఆరోగ్యకరమైన సరిహద్దులు**

స్పష్టంగా నో చెప్పడం వల్ల ఇతరులు వారి హద్దులను మీరరు. మీ సరిహద్దులను గౌరవిస్తారు. ఇది మీ కోసం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా, ఇతరులు మిమ్మల్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది.

# కొత్తిమీరతో 12 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..ఈ వ్యాధులకు దివ్యౌషధం..!




గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర ఆకు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం.

### కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

### జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు

## పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..




పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే, పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం చల్లబడి, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని తీసుకోవడం మంచి ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

### ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు,

## షుగర్.. రెండూ తగ్గుతాయట..!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

# నన్నెందుకు పిలిచారు..



తమిళ రచయిత ఎస్.వెంకటేషన్ రచించిన 'వేల్పారి' కార్యక్రమంలో సూపర్ స్టార్ రజనీకాంత్ పాల్గొన్నారు. కమల్ హాసన్ తనకంటే మేధావని ఆయన అన్నారు. రామకృష్ణ ఆశ్రమం తనకు పుస్తక పఠనం అలవాటు చేసిందని, ఎన్నో పుస్తకాలు చదివానని రజనీ చెప్పారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' చిత్రంలో నటిస్తున్నారు, ఇది ఆగస్టు 14న విడుదల కానుంది. అలాగే నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' మూవీ షూటింగ్ చేస్తున్నారు. తమిళ రచయిత ఎస్.వెంకటేషన్ రచించిన 'వేల్పారి' పుస్తకానికి మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో, చెన్నైలో శుక్రవారం సాయంత్రం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనికి సూపర్ స్టార్ రజనీకాంత్, డైరెక్టర్ ఎస్.శంకర్ చీఫ్ గెస్టులుగా హాజరయ్యారు. పుస్తకానికి సంబంధించిన ఇలాంటి కార్యక్రమానికి తనని అతిథిగా ఆహ్వానించడం ఆశ్చర్యంగా ఉందని రజనీ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో తన తోటి సీనియర్ హీరో కమల్ హాసన్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసారు.

రామకృష్ణ ఆశ్రమం వల్ల తనకు పుస్తక పఠనం అలవాటుగా మారిందని రజనీకాంత్ తెలిపారు. ఇప్పటివరకూ ఎన్నో గొప్ప పుస్తకాలు చదివానని చెబుతూ.. తనలో స్ఫూర్తినింపిన కొంతమంది రచయితలను గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచించిన ఓ పుస్తకం చదివి తాను కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. 'వేల్పారి' పుస్తకాన్ని తన ఫ్రెండ్స్ సజెస్ట్ చేశారని, ఇటీవలే చదవడం ప్రారంభించానని, ఇప్పటికే 25 శాతం బుక్ చదివేశానని తెలిపారు. సినిమాల నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత ఆ పుస్తకం చదవడం పూర్తి చేస్తానన్నారు.

ఏం మాట్లాడాలి అనేది విజ్ఞానమని, ఎలా మాట్లాడాలి అనేది ప్రతిభ అని, ఎంత మాట్లాడాలి అనేది స్టేజ్‌పై ఆధారపడి ఉంటుందని రజనీకాంత్ అన్నారు. అలాగే ఏం చెప్పాలి, ఏం చెప్పకూడదు అనేది అనుభవం నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలని పేర్కొన్నారు. ఇటీవల తాను చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదానికి దారి తీసినందున, ఈసారి ఆచితూచి మాట్లాడాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు కమల్‌హాసన్ లేదా శివకుమార్ లాంటి వారిని పిలవాల్సిందని, ఎందుక ంటే వారందరూ ఎంతో మేధావులని రజనీ అన్నారు. 'వేల్పారి' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తనను ఆహ్వాని ంచినప్పుడు, 75 ఏళ్ల వయసులో కూలింగ్ గ్లాసులు పెట్టుకొని స్లో మోషన్‌లో నడిచే తననెందుకు పిలిచారా? అని ఆశ్చర్యపోయినట్లు రజనీకాంత్ తనపై తాను జోకులు వేసుకున్నారు. ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కమల్ హాసన్ తన కంటే మేధావి అని రజనీ చెప్పడాన్ని నెటిజన్లు కొనియాడుతున్నారు ఇక సినిమాల విషయానికి వస్తే.. రజనీకాంత్ ప్రస్తుతం 'కూలీ' చిత్రంలో నటిస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అక్కినేని నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర లాంటి పాపులర్ స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా రిలీజ్ కానుంది. మరోవైపు నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్ లో రజనీ 'జైలర్ 2' మూవీ షూటింగ్ చేస్తున్నారు. ఇది బ్లాక్ బస్టర్ 'జైలర్' చిత్రానికి సీక్వెల్. మోహన్ లాల్, శివరాజ్ కుమార్ స్పెషల్ రోల్స్‌లో కనిపించ నున్నారు. నందమూరి బాల కృష్ణ కూడా క్యామియో చేస్తారని టాక్.

# ఎన్టీఆర్‌ని ఫాలో అవుతోన్న రౌడీ స్టార్

ఫరాన్ అక్తర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'డాన్ 3'లో రణ్‌వీర్ సింగ్ హీరోగా, కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించనున్నారు. ప్రస్తుతం యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న హీరో విజయ్ దేవరకొండ . ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్‌డ్రాప్ లేకుండా హీరోగా ఎదిగిన ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా, ఎంత ట్రోలింగ్ జరిగినా పట్టించుకోకుండా తన సినిమాలు తాను చేసుకుంటూ పోతుంటారు. పెళ్లిచూపులు, అర్జున్ రెడ్డి, గీత గోవిందం చిత్రాలతో స్టార్ హీరోగా ఎదిగిన విజయ్‌కి ఇటీవల కాలంలో సరైన హిట్టు పడలేదు. డియర్ కామ్రేడ్, వరల్డ్ ఫేమస్ లవర్, ఖుషీ, ఫ్యామిలీ స్టార్.. ఇలా వరుస చిత్రాలతో ఫ్లాపులు ఎదుర్కొన్న ఆయన 'కింగ్‌డమ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు.

అక్కినేని నాగార్జున ఇటీవల 'కుబేర'లో కీలక పాత్ర చేయగా, రజినీకాంత్ 'కూలీ'లోనూ లీడ్ క్యారెక్టర్ చేస్తున్నారు. అలాగే విక్టరీ వెంకటేష్.. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి మూవీలో ఓ క్యామియో రోల్ చేస్తున్నారు. నందమూరి బాలకృష్ణ 'జైలర్ 2'లో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా నటిస్తున్నారు. హృతిక్ రోషన్‌తో కలిసి వార్ 2లో నటిస్తున్నారు. బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ హిట్ చిత్రాల్లో 'డాన్' ఒకటి. దానికి సీక్వెల్‌గా వచ్చిన 'డాన్ 2' కూడా హిట్ అయింది. ఈ చిత్రాల డైరెక్టర్ ఫరాన్ అక్తర్... ప్రస్తుతం ' డాన్ 3 ' మూవీ తెరకెక్కించే ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే ఇందులో షారుఖ్ ఖాన్‌కి బదులుగా రణ్‌వీర్ సింగ్‌ని తీసుకొచ్చిన ఫరాన్.. కియారా అద్వాణీని హీరోయిన్‌గా తీసుకున్నారు. సినిమాలో డాన్ హైలట్ కావాలంటే రౌడీ స్టార్ విజయ్ దేవరకొండని తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే ఆయనకు కథ వినిపించగా ఓకే చెప్పేశాడని టాక్.



# అనుష్క ఎందుకు రాలేదు?..



'బాహుబలి' రీయూనియన్ పార్టీకి అనుష్క, తమన్నా గైర్హాజరుకావడం చర్చనీయాంశమైంది. తమన్నా హైదరాబాద్‌లో లేకపోవడం వల్ల రాలేదని సమాచారం వస్తుండగా.. అనుష్క మాత్రం ఇక్కడే ఉన్నా, 'ఘాటి' సినిమా పనుల్లో బిజీగా ఉండడంతో పార్టీకి రాలేకపోయిందట. మరోవైపు ఆమె లావు పెరగడం కారణంగా మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుందని టాక్. వీఎఫ్ఎక్స్ సహాయంతో ఆమెను స్లిమ్‌గా చూపించనున్న నేపథ్యంలో విడుదల ముందు బయట కనిపించకూడదన్న ఒప్పందం ఉన్నట్లు సమాచారం. ఇదే క్షాదు ఇంకా చాలా కారణాలు వినిపిస్తున్నాయి.

ప్రభాస్ , ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్లో తెరకెక్కిన 'బాహుబలి.. ది బిగినింగ్' మూవీ రిలీజై పదేళ్లు పూర్తయింది. దీంతో నెటిజన్లు ఆ చిత్ర యూనిట్‌కు విషెస్ చెప్పడంతో పాటు ఆ మూవీ సాధించిన రికార్డులు, కలెక్షన్లు గురించి సోషల్‌మీడియాలో ట్రెండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే టీమ్ అంతా ఒకచోట హాజరై రీయూనియన్ పార్టీ చేసుకున్నారు. హీరో ప్రభాస్, రానా దగ్గుబాటి, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి, సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, విజయేంద్ర ప్రసాద్, నిర్మాతలు శోభు యార్లగడ్డ, దేవినేని ప్రసాద్, రమా రాజమౌళి, స్టంట్ మాస్టర్ షోలోమన్ తదితరులు ఈ పార్టీలో పాల్గొన్నారు. 'ఇది నా మాట.. నా మాటే శాసనం' అంటూ రమ్యకృష్ణ ప్లకార్డు పట్టుకొని కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

పార్టీకి అందరూ హాజరైనా హీరోయిన్లు అనుష్క, తమన్నా జాడ కనిపించలేదు. తెలుగు సినిమా గతినే మార్చేసిన ఇలాంటి సినిమా రిలీజై పదేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ చేసుకుంటుంటే హీరోయిన్లు ఎందుకు హాజరుకాలేదని అందరూ చర్చించుకుంటున్నారు. అయితే ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం... తమన్నా హైదరాబాద్ లేకపోవడంతో పార్టీకి రాలేదట. మరోవైపు అనుష్క మాత్రం ఇక్కడే ఉన్నా 'ఘాటి' మూవీ ప్యాచ్ వర్క్‌లో బిజీగా ఉండటంతో హాజరుకాలేకపోయిందట. అయితే అనుష్క, రాజమౌళికి మధ్య గొడవ జరిగిందని కొందరు, ప్రభాస్‌పై అనుష్క కోపంతో ఉండటం వల్లే రాలేదని కొందరు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుకుంటున్నారు. ఇన్విటేషన్ అందగానే తాను పార్టీకి వస్తానని అనుష్క చెప్పిందట. తీరా ఆ టైమ్‌లో వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నానని సమాచారం పంపిందట. మొత్తానికి దేవసేన లేకపోవడంతో బాహుబలి రీయూనియన్ పార్టీ కళ తప్పిందనే చెప్పాలి. ప్రభాస్, అనుష్క పెయిర్‌ని మరోసారి లైవ్‌లో చూద్దామని ఆశలు పెట్టుకున్న ఫ్యాన్స్‌కి నిరాశే ఎదురైంది.

అయితే దీనిపై మరో వెర్షన్ వినిపిస్తోంది. 'ఘాటి' చిత్రంలో నటిస్తోన్న అనుష్క ఇటీవల కాలంలో బయట ఎక్కడా కనిపించలేదు. ఈ మధ్యన మళ్లీ లావు కావడంతోనే మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుందని, 'ఘాటి' సినిమా రిలీజ్ అయ్యేంతవరకు బయట కనిపించకుండా జాగ్రత్తలు తీసుకుంటోందని అంటున్నారు. 'ఘాటి'లో అనుష్కని స్లిమ్‌గా చూపించేందుకు వీఎఫ్ఎక్స్ ఎక్కువగా వాడుతున్నారట. ఈ నేపథ్యంలోనే రిలీజ్‌కి ముందు ఆమె బయట కనిపిస్తే మూవీపై ఎఫెక్ట్ పడుతుందని మేకర్స్ ఆందోళన పడుతున్నారట. ఈ నేపథ్యంలోనే బాహుబలి పార్టీకి అనుష్క గైర్హాజరైనట్లు తెలుస్తోంది. మరి ఇందులో నిజమెంత ఉందో దేవసేనే చెప్పాలి.

# చెప్పిన టైమ్‌కే వస్తోన్న ఓజీ



పవన్ కళ్యాణ్ సుజీత్ కాంబోలో వస్తోన్న పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సెప్టెంబర్ 25న విడుదల ఖరారైనప్పటికీ, అదే రోజున అఖండ 2 విడుదల కావడం వల్ల పోటీ తప్పదని ప్రచారం సాగింది. అయితే మేకర్స్ ఇటీవల పవన్ లుక్‌ని రిలీజ్ చేస్తూ, "ఫైరింగ్ ఫినిష్డ్ సెప్టెంబర్ 25కే వస్తాం" అని స్పష్టం చేశారు. దీంతో ఫ్యాన్స్‌లో ఉన్న సందేహాలు తొలగిపోయాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తోన్న ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా, ఇమ్రాన్ హస్మీ విలన్‌గా నటిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చినా అదిరిపోయే స్టైల్, ఆకట్టుకునే మేనరిజంతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ . పట్టుమని 30 సినిమాలు చేయకపోయినా తెలుగు సినీ ఇండస్ట్రీని శాసించే స్థాయికి చేరుకున్నారాయన. ఇమేజ్ పరంగా అన్న చిరంజీవి కంటే ఒక మెట్టుపైనే ఉంటారు. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే జనసేన అనే పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి వెళ్లిన పవన్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి రెండు చోట్లా ఓడిపోయారు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ఐదేళ్లు ఎంతో కష్టపడి 2024లో జరిగిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి భారీ మెజార్టీతో గెలుపొందడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయ్యారు. సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ తాను పవర్‌స్టార్‌నని నిరూపించారు.

రాజకీయాల్లో బిజీగా ఉండటంతో పవన్ కళ్యాణ్ సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే తన కారణంగా వాయిదా పడుతోన్న సినిమాల కోసం ఇటీవల లుక్ మార్చిన పవన్ వరుసగా షూటింగుల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాలు పూర్తిచేసి ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో షూటింగులో పాల్గొంటున్నారు. పవన్ కళ్యాణ్ నుంచి సినిమా వచ్చి రెండేళ్లు దాటిపోయింది. 2023లో 'బ్రో'తో పలకరించిన ఆయన ఈ ఏడాది రెండు చిత్రాలతో వస్తున్నారు. 'హరిహర వీరమల్లు' ఈ నెల 24న రిలీజ్‌కి సిద్ధం కాగా.. 'ఓజీ' దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల కానుంది. 'ఓజీ' రిలీజ్ డేట్‌ని మేకర్స్ చాలారోజుల క్రితమే అధికారికంగా ప్రకటించినా ఫ్యాన్స్ గందరగోళానికి గురవుతున్నారు. సుజీత్ డైరెక్షన్లో పవన్ నటిస్తోన్న పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ మూవీ 'ఓజీ'పై ఎన్నో అంచనాలున్నాయి. పవన్ కళ్యాణ్ ఇలాంటి లుక్‌లో కనిపించి చాలాకాలమే కావడంతో ఈ మూవీని ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అయితే రిలీజ్ డేట్ అఫిషియల్‌గా ప్రకటించినా సెప్టెంబర్ 25న కచ్చితంగా వస్తుందా? రాదా? అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఎందుకంటే అదేరోజు 'అఖండ 2' కూడా రిలీజ్ కానుంది.

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో తెరకెక్కుతోన్న 'అఖండ 2'పైనా భారీ అంచనాలున్నాయి. బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ మంచి స్నేహితులు కావడం, పైగా ఏపీ ప్రభుత్వంలో భాగస్వాములు కావడంతో ఇద్దరి మధ్య పోటీ ఉండకపోవచ్చని అనుకుంటున్నారు. దీంతో 'ఓజీ' వెనక్కి తగ్గే సూచనలున్నాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అనుమానాలన్నింటికీ మేకర్స్ చెక్ పెట్టేశారు.

తాజాగా పవన్ కళ్యాణ్‌కి చెందిన అదిరిపోయే లుక్‌ని రిలీజ్ చేసిన మేకర్స్ .. 'ఫైరింగ్ ఫినిష్డ్' అంటూ అప్‌డేట్ ఇచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. డీవీవీ దానయ్య నిర్మాతగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హస్మీ విలన్‌గా నటిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 2 కోట్లతో హాస్పిటల్ నిర్మాణం..

'యూనివర్సిటీ' మూవీ ప్రెస్‌మీట్‌లో ఆర్.నారాయణమూర్తి గుప్త దానాల గురించి వివరించిన గోరటి వెంకన్న. తన ఊర్లో రెండు కోట్ల రూపాయలతో ఆస్పత్రి నిర్మించి తన పేరుగానీ, తన తల్లిదండ్రుల పేరు గానీ పెట్టుకోలేదని తెలిపారు. సినీ ఇండస్ట్రీలో తొలి నుంచి ఒకే భావజాలంతో సినిమాలు చేస్తున్నారని కొనియాడారు. వ్యవస్థను ప్రశ్నించే సినిమాలు తీసినా, హింసను ఎప్పుడూ ప్రోత్సహించలేదని, తన భావాలను, మార్గాన్ని ఏనాడూ మార్చుకోలేదు" అని గోరటి వెంకన్న పేర్కొన్నారు. నిజాయితీ, సామాజిక చైతన్యానికి ప్రతిరూపంగా నిలిచిన నారాయణమూర్తి తీసిన సినిమాను ప్రజలు ఆదరించాలని ఆకాంక్షించారు.

తెలుగు సినిమా పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి. కెరీర్ తొలినాళ్లలో చిన్నాచితకా పాత్రల్లో కనిపించిన ఆయన ఆ తర్వాత దర్శక నిర్మాతగా మారి సామాజిక చైతన్యాన్ని, సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే చిత్రాలు రూపొందించారు. స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై ఇప్పటివరకు సుమారు 30కి పైగా చిత్రాలు తెరకెక్కించారు. అడవి బిడ్డలు, ఎర్ర సముద్రం, ఎర్ర సైన్యం. చీమలదండు, వీర తెలంగాణ, పీపుల్స్ వార్, నిర్భయ భారతం వంటి చిత్రాలతో పేరు తెచ్చుకున్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ సినిమాలు తీసే ఆయన్ని 'పీపుల్స్ స్టార్' అని పిలుస్తారు సినీ ప్రియులు. ఆర్. నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'యూనివర్సిటీ (పేపర్ లీక్)' చిత్రం ఆగస్టు 22 న విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో గోరటి వెంకన్న , అద్దంకి దయాకర్, దేశపతి శ్రీనివాస్, అందెశ్రీ, జయరాజ్, నందిని సిదారెడ్డి, ప్రొఫెసర్ ఖాసీం తదితరులు పాల్గొని ఆర్.నారాయణమూర్తి గొప్పతనాన్ని కొనియాడారు.



ఊర్లో రెండు కోట్లు పెట్టి ఒక హాస్పిటల్ కట్టించి నాగం జనార్ధన్ రెడ్డి గారితో ప్రజలకు అంకితం చేశారు. దానికి తన పేరు గానీ, తన తల్లిదండ్రుల పేరుగానీ పెట్టుకోలేదు. విచిత్రం ఏందంటే అందరికంటే ముందే వాళ్ల నాన్నగారి కోరిక మేరకు ఆ ఊర్లో ఆలయం కూడా కట్టించాడు. ఇంత చేసినా ఏనాడూ ఇది చేశాను అని చెప్పుకోలేదు. తనకేం కావాలో కోరుకోకుండా మాలాంటి వాళ్లని దగ్గరుండి నడిపించాడు. పైకి సాధారణంగా కనిపిస్తాడు గానీ రాజకీయ అంశాలపై చాలా లోతైన సబ్జెక్ట్ గలవాడు.

ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ ... ' ఆర్.నారాయణమూర్తి లాంటి వ్యక్తులు సినీ ఇండస్ట్రీలోనే కాదు సమాజంలోనూ అరుదుగా ఉంటారు. వెయ్యి మంది కాదు 10 వేల మంది నారాయణమూర్తికి మనిషికో లక్ష రూపాయలు చొప్పున ఇచ్చేవాళ్ళు ఉంటారు. అంతమంది ఫ్రెండ్స్ ఉంటారు ఆయనకు. ఊర్లో రెండు కోట్లు పెట్టి ఒక హాస్పిటల్ కట్టించి నాగం జనార్ధన్ రెడ్డి గారితో ప్రజలకు అంకితం చేశారు. దానికి తన పేరు గానీ, తన తల్లిదండ్రుల పేరుగానీ పెట్టుకోలేదు. విచిత్రం ఏందంటే అందరికంటే ముందే వాళ్ల నాన్నగారి కోరిక మేరకు ఆ ఊర్లో ఆలయం కూడా కట్టించాడు. ఇంత చేసినా ఏనాడూ ఇది చేశాను అని చెప్పుకోలేదు. తనకేం కావాలో కోరుకోకుండా మాలాంటి వాళ్లని దగ్గరుండి నడిపించాడు. పైకి సాధారణంగా కనిపిస్తాడు గానీ రాజకీయ అంశాలపై చాలా లోతైన సబ్జెక్ట్ గలవాడు. అనేక అంశాల పట్ల సాధికారికమైన జ్ఞానం కలిగి తెలుగు సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన గొప్ప ప్రజానటుడు ఆర్.నారాయణమూర్తి. విప్లవ భావాలు కలిగినా ఏనాడు హింసను ప్రోత్సహించలేదు. హింసను ఇష్టపడే ఏ మనిషీ మనిషే కాదని చెబుతూనే.. ఈ వ్యవస్థలో మనుషులు అనివార్యంగా హింసకు ఎలా ప్రేరేపించబడతారో, హింసా రాజ్యం ఎలా ఉంటుందో తన సినిమాల్లో చూపించారు. వ్యవస్థీకృతమైన ఆధిపత్యాలను ధిక్కరించడం కోసం కళాకారులతో కలిసి తనవంతుగా సుదీర్ఘ ప్రయాణం చేశారాయన. సినీ ఇండస్ట్రీకొచ్చి ఎంతోమంది తమ భావాలను మార్చుకున్నా ఆర్.నారాయణమూర్తి మాత్రం తొలి నుంచి ఇప్పటివరకు తన భావాలను, మార్గాన్ని మార్చుకోకుండా ఒకే పంథాలో వెళ్తున్నారు. అలాంటి నిజాయతీ కలిగిన వ్యక్తి తీసిన ఈ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని కోరుకుంటున్నా' అని ప్రసంగాన్ని ముగించారు గోరేటి వెంకన్న.

Printed by RATNA GRAPHICS, at H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Published by CHERUKU UPENDAR on behalf of CHERUKU UPENDAR ( HAMSA PUBLICATIONS ), Printed at HYDERABAD and Pulblished at H.No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPUR MET MANDAL,Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City,Telangana. *Editor : CHERUKU UPENDAR E-mail: prabhathasuryudueditor@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555